నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
31 బుధవారం, జులై 2024 పేజీలు: 08


# టిడిపి అభిమానులపై వైసిపి నాయకులు దాడి



పీలేరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలకడ మండలం, పంచాయతీ బాట వారిపల్లి చెందిన పి సిద్దయ్య నాయుడు 60 రెడ్డి లక్ష్మమ్మ ,ప్రభావతి, తిరుపతి నాయుడులపై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఏ రామారావు, నాగ సుధా, నాగ రాజు, పి అలివేలు , ఏ పవన్, నరేష్, అక్కయ్య ఏడు మం ది వైసీపీ నాయకులు మంగళవారం సాయంత్రం దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సిద్దయ్య నాయుడు మరియు ముగ్గురు మహిళలు తమ భూమిలో అలసంద పంటను వేసుకున్నారు. ఆ పంట బాగా ఎదిగి మరి కొద్ది రోజులలో కాపుకు వచ్చే సమయంలో ఏడు మంది వైసిపి పార్టీ నాయకులకు చెందిన పశువులు పడ్డాయి అక్కడే ఉన్న బాధితులు ఈ విషయాన్ని గమనించి పశువులను బయటకు తోలటానికి ప్రయత్నిస్తూ అక్కడే ఉన్న ఏడు మంది మూకతో మా పొలంలోకి మీ పశువులు రాకుండా చూసే బాధ్యత మీపై ఉండగా కావాలనే మీరు మా పొలంలోకి తోలడం అన్యాయమని సావధానంగా చెప్పారు అందుకు వైసీపీ నాయకుల బాధితుల మధ్య మాట మాట పెరిగింది. మూకుమ్మడిగా ఏడు మంది సిద్దయ్య నాయుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తలకు బలమైన గాయాలు 4లో

# మహిళా మార్ట్‌లో 15 నుండి 20 లక్షల స్వాహా

**ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడు**

**మహిళా మార్ట్ పై విచారణ జరిపిస్తాం**

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న మహిళ' మార్ట్‌లో 15 లక్షల పైచిలుకు స్వాహా చేయడం జరిగిందని ఇంటి దొంగలు ఈశ్వరుడైన పట్టుకోలేడు అన్న సామెత విధంగా మహిళా మార్ట్‌లో జరిగిన అమౌంట్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మహిళా మార్ట్‌ను ఆయన టిడిపి నాయకులతో కలిసి తనిఖీ నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మార్ట్‌లో దాదాపు15 నుండి 20లక్షలరూపాయల పైన స్వాహా జరిగిందన్నారు. గతంలో మహిళా మార్ట్ లో డ్వాక్రా సభ్యులతో వసూలు చేసిన డబ్బు దాదాపు 11 లక్షల పైన పెట్టుబడి పెట్టి ఈ మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, మార్ట్ 6లో




**ఫ్రీ ముసుగులో ధన దోపిడి**

**వైద్యులు రెఫర్ చేసేది ఒక చోటికి...**

**ఫ్రీ అంబులెన్స్ వెళ్లేది మరోక చోటికి...**

**తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి మామూళ్లు**

**మూడు పువ్వులు ఆరు కాయలుగా అవుట్ సోర్స్ సిబ్బంది**



రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ ముసుగులో అవుట్ సోర్సింగ్ సిబ్బంది ధన దోపిడికి తేర తీశారని పలువురు చర్చించుకుంటున్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి నిత్యం పలువురు రోగులు కానీ, ప్రమాదాల బారిన పడిన వారు వస్తుంటారు. ప్రమాదాలు బారిన పడిన వారి పరిస్థితి విషమం అయితే ఆసుపత్రి వైద్యులు తిరుపతి, కడప, బెంగుళూర ప్రాంతాలకు రెఫర్ చేస్తుంటారు. ఇదే ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందిలో కొంత మంది రెఫర్ చేసిన రోగి వారి తాలుకా కనుక్కోని ఉచిత అంబులెన్స్ మనం అనే సంస్థది ఉన్నది. ఆ అంబులెన్స్ లో ఉచితంగా వెళ్లాలని సూచిస్తుంటారు. చివరకు అంబులెన్స్‌ను వారే పిలిపిస్తారు. వారే తిరుపతికి పంపిస్తారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఒక రోగిని పరీక్షించి తిరుపతి రూయా, సిమ్స్‌కు రెఫర్ చేస్తారు. కానీ మనం అంబులెన్స్ వెళ్లేది తిరుపతి రమాదేవి, సంకల్ప, నారాయణ ఆసుపత్రులకు తీసుకుని వెళ్లుతున్నారని పలువురు అంటున్నారు. ఎందుకంటే ఈ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం పేషంట్ ను తీసుకొని వచ్చిన అంబులెన్స్ వారికి కొంత డబ్బు ఇస్తున్నట్లు సమాచారం. వచ్చిన డబ్బులలో అంబులెన్స్ డ్రైవరు కొంత అవుట్ సోర్సింగ్ సిబ్బంది కొంత పంచుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా చేయడం వల్ల ఉచితం అనే పదానికి 6లో

# పేద, మధ్యతరగతి ప్రజల పక్షపాతి చంద్రబాబు

**సొంతింటి కల చంద్రబాబు తనే సాధ్యం**

**తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: పేద, మధ్యతరగతి ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబేనని, ఆయన ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందనీ రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందని పేద మధ్యతరగతి వారి కోసం నాలుగు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎన్నికల హామీల లో భాగంగా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ సర్కార్ ఇప్పుడు మరొక కీలక నిర్ణయానికి నాంది పలికిందని "హౌస్ ఫర్ ఆల్ " అనే విధానంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ఐదు కీలకమైన హామీలు అమలుకై ఐదు సంతకాలు పెట్టిన చంద్రబాబు,వేలాదిమంది నిరుద్యోగులు,రైతులు,65 లక్షల మంది పింఛన్ దారులు యువత పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టేసరికి ప్రభుత్వ ఖజానాలో ఒక పైసా కూడా లేదన్నారు,ఏ శాఖలో చూసిన అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు 6లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

**ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



కడప ఐటిఐ సర్కిల్ మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. కడప నగరంలో మంగళవారం ఆమె పలు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా కడప నగరంలో మున్సిపల్ గ్రౌండ్ దగ్గర ఉన్న రాజరాజేశ్వరి గుడిలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత కడప నగరంలోనీ ఖలీల్ నగర్ కీజర్ మస్జిద్ దగ్గర రోడ్లు, కాలువల మరమత్తులు తదితర వాటిని పరిశీంచారు. కడప నగరంలోని తిలక్ నగర్ లో రోడ్లు, కాలువలు,ప్రజా సమస్యల పై తిలక్ నగర్ ను సందర్శించారు. కడప నగరంలోని 3 వ డివిజన్ లో బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల%ు%హాస్టల్ సందర్శించారు. కడప నగరంలోని మహావీర్ సర్కిల్ దగ్గర ఉన్న సుబ్రమణ్య స్వామి టెంపుల్ లో కళ్యాణం మహొత్సవం లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఏవైనా సమస్యలు తమ దృష్టికి తెస్తే వాటిని సత్వరం పరిష్కారం అందిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్ నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ

## మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పెన్షన్ దారులు ఎవరు సచివాల యం వద్దకు వెళ్లకుండా ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు,ఒంటరి మహిళ, చర్మ కళాకారులు, హిజ్రా, హెచ్ఐవి, డప్పు కళాకారులు, వివిధ కళా కారుల పెన్షన్లు ఆగష్టు-2024 నెల మొత్తాలను సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా పెన్షన్ లబ్ధి దారుల ఇంటి వద్దనే ఆగష్టువ తేదిన ఉదయం 6.00 గం. నుండి పంపిణీ చేయడం జరుగును. కావున లబ్దిదారులందరూ ఇంటి వద్దనే అందుబాటులో ఉండే పెన్షన్ తీసుకోవలసినదిగా తెలియజేయడమైనది. పెన్షన్‌దారులు ఎవరూ సచివాలయం వద్దకుగాని, ఇతర కార్యాలయములకు గాని వెళ్ళనవ సరం లేదని తెలిపారు

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలి

## పెండ్లిమర్రి మండల ఏ.వో. ఓబులేసు



పెండ్లిమర్రి మండలం, పెండ్లిమర్రి ఆర్. బీ. కే. పరిధి లోని పద్మావతి అనే మహిళా రైతు కు మండల అగ్రికల్చర్ అధికారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవ సాయం పద్దతిలో వంగ పంటకు జీవా మృతం డెమో చేయించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఓబులేసు మాట్లాడుతూ, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం పద్దతులను పాటించాలని రైతులకు తెలిపారు. జీవామృతం వాడడం వలన భూ సారాన్నిపెంచుకోవచ్చు అన్నారు. ద్రవజీవా మృతం కు కావలసిన పదార్థాలు1) 10కేజీలు ఆవు పేడ 2)10లీటర్లు ఆవు మూత్రం, 3) 2 కేజీలు బెల్లం, 4) 2కేజీలు పప్పు దినుసుల పిండి, 5)గుప్పెడు పుట్ట మట్టి ఇవి వాడడం వలన భూమిలోని సూక్ష్మ జీవుల శాతం పెరిగి జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రంలో పెండ్లిమర్రి మండల ఏ.వో. ఓబు లేసు, మండల అగ్రికల్చర్ అధికారులు, పద్మావతి మహిళా రైతు, పాలొ న్నారు. కార్యక్రమంలో ఏఈ ఓ. గంగాధర్ రెడ్డి విహెచ్ఏ. వసంత, ఎన్ఎఫ్ ఏ.సందీప్, గంగిరెడ్డి ప్రకృతివ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ కృష్ణయ్య సూచనలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ కృష్ణయ్య ఆకస్మికంగా సందర్శించారు.ఇందులో భాగంగా అధ్యాప కుల విద్యార్థుల హాజరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను పరిశీ లించిన అనంతరం ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల నిర్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థినులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో ఇంటర్ ఫలితాల్లో మదనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థాయిలో మార్కులు సాధించాలన్నారు.రాష్ట్రస్థాయిలో ఈ కళాశాల నుండి ర్యాంకులు సాధించే సాధించడం గర్వించదగ్గ విషయమని, రాబోవు పరీక్షలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ మా కళాశాలలో 2024 మార్చి ఫలితాలలో జిల్లాలో అనేక విభాగాలలో ప్రథమ స్థానాలు సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఎల్ అసోసియేషన్ నాయకుడు అధ్యక్షుడు నాగ సురేష్,అధ్యాపకులు,విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వరిలో కాలిబాటలు తీయడం వల్ల అధిక దిగుబడులు

## మండల వ్యవసాయాధికారి జాఫర్ షరీఫ్



కలస పాడు :మేజర్ న్యూస్: మండలంలోని వరి పంట సాగు చేసే రైతులు వ్యవసాయ అధికారు ల సలహాలు సూచనలు పాటించి అధిక దిగు బడిని సాధించవచ్చని, మండల వ్యవసాయ అధికారి, యస్. జాఫర్ షరీఫ్ తెలిపారు సోమవారం కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలోని స్థానిక రైతు సోముల ఆదిరెడ్డి పొలం వద్ద అందు బాటులోఉన్న రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారి మాట్లాడుతూ ప్రతి రెండు మీటర్ల నాట్లకు 20 సెం. మీ. వెడల్పు గల కాలి బాటలు తీయాలని తెలిపారు.దీనివలన ఎక్కువ గాలి వెలుతురు వరి పైరు లోనికి ప్రవేశించడం వలన మొక్కల్లో కిరణజన్య సంయోగ క్రియ బాగా జరిగి అధిక దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. వరిలో ఎక్కువ పిలకలు కట్టడం జరుగుతుందన్నారు. చీడ పీడల ఉధృతి కూడా తగ్గుతుంది సుడిదోమ వలన ఆశించే దోమ పోటును తగ్గించ వచ్చు, ఎరువులు పురుగుల మందులు వాడటానికి మరియు పైరు పరిస్థితి గమనించడానికి ఈ కాలి బాటలు చాల ఉపయోగపడ తాయన్నారు. మండల వ్యవసాయ అధికారి గ్రామ వ్యవసాయ సహాయకురాలు వి.ఏ.ఏ. మునికుమారి, ఎ.పి.సి. ఎన్.ఎఫ్. సిబ్బంది - రామకోటి, లక్ష్మి నగేష్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన వైష్ణవి స్కూల్ విద్యార్థులు

## పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణం మైదుకూరు రోడ్డులో శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సి పల్ కళ్యాణి తెలిపారు. ఈనెల 27, 28 వ తేదీలలో నంద్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలలో ఈ పాఠశాల నుండి 6 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఆగస్టులో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎన్నికై నట్లు కరస్పాండెంట్ రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

## జిల్లా పంచాయతీ అధికారి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మంగళవారం మండల పరిషత్ కార్యా లయం నందు ఏర్పాటు చేసి న సమావేశంలో జిల్లా పంచా యతీ అధికారి డి.ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్య దర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు, డిజి టల్ అసిస్టెంట్లకు పంచాయతీలలో చేయవలసిన పారిశుధ్యం, మంచినీటి సరఫరా, గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకకుండా చూడటానికి తీసుకొనవలసిన చర్యలు తెలి పారు. వీటిపై ప్రభుత్వము ఏర్పాటు చేసిన యాప్‌లలో ప్రతి విషయమును అప్‌లోడ్ సకాలములో చేసి మండలమును జిల్లా లో మొదటి స్థానంలో ఉంచాలన్నారు. ఇంటి పన్ను క్రమ బద్ధీకరిం చేందుకు అందరూ కృషి చేయ వలసినదిగా, పారిశుద్యాన్ని మెరుగు పరచాల ని ఆదేశించారు. ఎంపిడిఓ ఏ.జాషువా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. విజయశేఖర్, డియల్‌పిఓ. రమణారెడ్డి, ఈఓపీఆర్డీ. రంతుల్లయ్య రిషోర్స్ పర్సన్ దేవేంద్ర, సచివాలయాల కార్యదర్శులు, అసిస్టెంటు ఆంజనేయులు హాజరైనారు.

# వీధి కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మున్సిపల్ కమి షనర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు నగర పంచాయతీలో ఉన్న వీధి కుక్కల బెడద తొలగించడానికి వీధి కుక్కలను పట్టుకొని రాబిస్ వ్యాక్సినేషన్ వేయించడం జరిగినదని వెటర్నరీ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సానిటరీ సెక్రటరీలు మేస్త్రిలు, మునిసిపల్ సానిటరీ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణా నిర్మూలనకు చర్యలు

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద మంగళ వారం పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సమా జంలో మానవతా విలువలు మెరుగుపడినప్పుడే మానవ అక్రమ రవాణాకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు.గత ఐదు సంవత్సరాలలో ముప్పై వేల మందికిపైగా అక్కచెల్లెమ్మలు అదృశ్యమయ్యారని,వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని పేర్కొన్నారు. అందరం సమిష్టిగా సమస్యను లేకుండా చేయా లన్నారు. అనంతరం స్థానిక నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ నందు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెచ్.ఎం.శ్రీనివాసులు మాట్లా డుతూ బాలల అక్రమ రవాణా అనేక రూపాలలో జరిగే అవకాశం ఉందని, బాలలు బయట వ్యక్తులతో పరిచయం లేని వారిని నమ్మకూడదన్నారు. అనం తరం పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మాట్లాడుతూ ఒంటరిగా జాతర్లకు, ఫంక్షన్లకు వెళ్ళకూడదని, పరిచయం లేని వారు ఇచ్చే తినే తిను బండారాలు తీసుకోరాదని,సెల్ ఫోన్,సోషియల్ మీడియా,ఆన్లైన్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు.ఈ హాస్టల్ వార్డెన్ రాంప్రసాద్,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రమీల, మండల కోఆర్డినేటర్ రాధా రాణి,ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నిర్మల, అల్తాఫ్, జయలక్ష్మి, నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు టిడిపి నాయ కులు నాగూర్ వలి,షంషీర్, కమలామర్రి కృష్ణ, సంగం బ్రదర్స్, జెసిబి వేణు, జీవి నాయుడు, మాకినేని చంద్రశేఖర్, సిమెంట్ రమణ, ప్రభాకర్, బిజెపి జర్మన్‌రాజు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవా రం నుంచి తరగతులను ప్రారం భిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సంద ర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తలిదండ్రులు ఉదయం 10 గంటలకు కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఓరియెంటేషన్ కార్యక్రమంలో పాల్గొనవల సిందని తెలియజేశారు. విద్యార్థులకు బుధవారం నుంచి తరగ తులు ప్రారంభమవుతాయని క్రమం తప్పకుండా విద్యార్థులు కళాశాలకు హాజరు కావాలని ఆయన అన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే తమ సంకల్పమన్నారు.

# యుసిఐఎల్‌ను సందర్శించిన త్రిబుల్ ఐటీ విద్యార్థులు



వేముల మేజర్ న్యూస్ త్రిబుల్ ఐటీ విద్యార్థులు యుసిఐఎల్ యురే నియం ఖనిజం ప్రాసెసింగ్ యూని ట్‌ను సందర్శించారు. వాటి లో 48 మంది విద్యార్థులు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్, త్రిబుల్ ఐటీ కడప నుండి ఇద్దరు ఫ్యాకల్టీలు యుసిఐఎల్ తుమ్మలపల్లె యూనిట్‌లోని యురేని యం ధాతువు ప్రాసెసింగ్ సౌకర్యాలను సందర్శించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ 2024లో 70 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్లాటినం జూబ్లీని గ్రాండ్‌గా జరుపు కోవడానికి యుసిఐఎల్ ఫ్లాగ్‌షిప్ కింద అనేక ఈవెంట్‌లు నిర్వహించబడు తున్నాయి. ఈ సందర్శనల వెనుక ఉన్న ప్రధాన కారణం దేశం పురోగతి అభివృద్ధిలో డిఏఈ సహకారం గురించి యువకు లకు అర్థమయ్యేలా చేయడం. అమ్జద్ అలీ విపిన్‌కుమార్ శర్మ వరుసగా గని మిల్లులో ఖనిజాల ప్రాసెసిం గ్‌పై ప్రదర్శన ఇచ్చారు. సుమన్ సర్కార్, డిజిఎం (మిల్లు) విభాగాధి పతి విద్యార్థులకు స్వాగతం పలికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కడప ప్రతినిధులకు జ్ఞాపికను అందజేశారు. కె.నాగరాజు అతని బృందం విద్యార్థులందరికీ మెమెంటో బ్రోచర్లు అందిం చారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, ఎన్‌వి రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, చంద్రశేఖర్, సురేష్, టిసిఎస్ రెడ్డి, ఎల్.కోటేశ్వరరావు, భద్రదాస్, హిమాన్షు తివారీ, రవికుమార్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం



మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని నిమ్మనపల్లి రోడ్డు, వశిష్టస్కూల్ ఎదురుగా ఆర్ఎస్ఎస్ నగరులో వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఆడికృత్తిక మహో త్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ, రాచపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ ఆడికృత్తిక ఉత్సవాలు కన్నుల పండువలా జరిగాయి. ఉద యం నుండి రాత్రి వరకు వేలాది మంది భక్తులు సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆడి కృత్తిక సందర్భంగా సుబ్రహ్మణ్యం స్వామివారి విగ్రహాన్ని అర్జున్‌కుమార్ అత్యంత సుందరంగా అలంకరించారు. హరోహర వేలుమురగ అంటూ భక్తు లు నినాదాలు చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, తీర్థ ప్రసాదాలు అంద జేశారు. కార్యక్రమంలో కుర వంక సర్పంచ్ పసుపులేటి చలపతి, రిటైర్డ్ సిఎస్డిటి సత్య కుమార్, పి.ఎల్.జయ కుమార్,బాబు రెడ్డి, ఇట్టా చంద్రశేఖర్,నాగ పవిత్ర కృష్ణమూర్తి, దొంతి మల్లికార్జున,శ్యామలమ్మ ఆరెప్ప, జయం నవీన్‌కుమార్, మేస్త్రి చంద్ర, సుజాతమ్మ, మేస్త్రి రమణ, కరెంటు శీన, కిషోర్, దయ్యాల మల్లీ రెడ్డి, యుగంధర్, రాజ్ కుమార్, బ్రిక్స్ శ్రీనివాసులు, కరెంటు శ్రీనాథ్, వేంపల్లి రమేష్, విఆర్వో శేఖర్, అర్చకులు సంజయ్ శర్మ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌పై చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలి

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల పై సీఎం చంద్రబాబు ఎప్పటిలాగా యూటర్న్ తీసుకున్నారని, అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే భయ మేస్తోందటూ అబద్ధాలు ఆడు తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి విమర్శిం చా రు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ఆ మాటలు అన్నారని, కూటమి భాగ స్వామి అయిన పవన్ కళ్యాణ్ కనీసం నోరు మెదపడం లేదని ఆయన పేర్కొ న్నారు. టిడిపి కూటమి ప్రకటించిన పథకాల అమలు సాధ్యం కాదని, ఎన్ని కల ముందు తాము పేర్కొన్నామని, తనకు సంపద సృష్టించడం తెలుసంటూ, చంద్రబాబు గొప్పలు చెప్పి, ఇప్పుడు గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇసుక ఉచితమన్నారు కానీ గతంలో మా ప్రభుత్వ హయాంలో కంటే, ఎక్కువ ధరతో అమ్మడం ఎంతవరకు సమంజసం అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది అమలు చేయలేదన్నారు. రైతుల ఖరీఫ్ సాగు ప్రారంభించినా, వారికి ఇప్పటివరకు పెట్టుబడి సహాయం ఇవ్వలేదన్నారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సహాయం కూడా ఇవ్వలేదన్నారు. ఇలా అన్ని వర్గాలను టిడిపి కూటమి ప్రభుత్వం మోసం చేస్తూ మాట తప్పడం చంద్రబాబు నైజం అన్నారు. రాష్ట్రం లో గత 50 రోజులు గా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డి చపాతి లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జన సేన పార్టీ బిజెపి పార్టీలు సూపర్ సిక్స్ అనే పథకాలను ఏర్పాటులో అట్టర్ ప్రాప్తి అయినాయిని,అలా ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తున్నదని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్‌లో రాష్ట్ర ప్రజలను మోసం చేసి బ్రతుకుతున్నారని ఆయన దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంలో ఇసుక ఉచిత మన్నారు, కానీ ఎక్కడ దాఖలాలు ఎక్కడ లేవని గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం లేదని రాష్ట్రమంతా చర్చలు జరుగుతుందని శ్రీనివాసులు అన్నారు. రానున్నది జగన్ ప్రభుత్వమేనని ఈ విషయాన్ని ప్రతిపక్షాలు ప్రజలు నిర్ధారిం చారని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అవినీతి మోసకాలపు ప్రభుత్వా లను అమలు చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి, మందల నాగేంద్ర, సిహెచ్ రమేష్, కే రమణా ఒడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, మల్లు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



వేముల మేజర్ న్యూస్ వేము ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిం చి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేసి, డెంగ్యూ వ్యతిరే మాసోత్సవం సందర్భంగా సబ్ – యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే– డ్రైడే ని పాటించాలని పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్ధయ్య అన్నారు. కార్య క్రమములో సి.హెచ్.ఓ. వీణాకుమారి ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ. ఆశా కార్యకర్త శాంతి పాల్గొన్నారు.

# అత్యాశకు పోతే అంతే సంగతులు

## పల్లెలను కూడా వదలని సైబర్ నేరగాళ్లు



తొండూరు మేజర్ న్యూస్ ప్రస్తు తం చిన్న చిన్న పట్టణాలు, పల్లెల్లో కూడా సైబర్ నేరాల బాధి తుల సంఖ్య పెరుగుతోంది. రోజు రోజుకీ సైబర్ మోసాలకు గురవు తోన్న వారి సంఖ్య ఎక్కువవుతోం ది. రోజురోజుకీ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో...ఎలాగైనా డబ్బు సంపాదించాలని అత్యాశ. అందుకు తోడు చేతిలో స్మార్ట్ ఫోన్. ప్రపంచంలో ఉన్న సమాచారమంతా అర చేతిలో వాలిపోతున్న రోజులు. స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తే రాత్రికి రాత్రి లక్షాదికారి కావొచ్చు. ఇదిగో ఈ అత్యాశనే కొందరు నేరస్థులు ఆయుధంగా మలుచుకుంటున్నారు. అమాయకులను బురిడి కొట్టిం చి లక్షలు దోచుకుంటున్నారు. అయితే మొన్నటి వరకు ఇలాంటి నేరాలు కేవలం హైదరాబాద్, ముంబయి, బెంగళూరు వంటి పెద్ద పెద్ద పట్టణాలకు మాత్రమే పరిమితం అనుకునే వాళ్లం. కానీ ప్రస్తుతం చిన్న చిన్న పట్టణాలు, పల్లెల్లో కూడా సైబర్ నేరాల బాధితుల సంఖ్య పెరుగుతోంది. రోజురోజుకీ సైబర్ మోసాలకు గురవుతోన్న వారి సంఖ్య ఎక్కువవుతోంది.

# సమాజానికి ఇచ్చే బహుమతి నేత్రదానం

## స్నేహిత అమృత హస్తం అధ్యక్షుడు రాజు



వేంపల్లె మేజర్ న్యూస్: సమా జానికి మనమిచ్చే ఆఖరి బహు మ తి నేత్ర దానమని స్నేహిత అమృత హస్తం నేత్ర సేకరణ కేంద్రం అధ్య క్షుడు రాజు పేర్కొన్నారు. స్థానిక బొడ్డు చావిడి వీధికి చెందిన మొగ లి రామసుబ్బమ్మ(93) మృతి చెందింది. ఆమె కుమారులు రామబ్రహ్మం, వీర బ్రహ్మం, రవీంద్రబాబు, కుమార్తెలు వీరమ్మ, ఈశ్వరమ్మ, వీరకుమారి, వీర శోభ, విజయలక్ష్మి, కోడళ్లు ధనలక్ష్మి, కమలాదేవి, అల్లుళ్లు పద్మనాభరావు, కుమార్, చంద్రశేఖర్ నేత్రదానానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలో స్నేహిత అమృత హస్తం నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు, టెక్నీషియన్ హరీష్ మృతదేహం నుండి కార్నియాలను సేకరించి అగర్వాల్ నేత్ర నిధికి పంపారు. నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదన్నారు. మరణానంతరం ఆ కుటుంబ సభ్యులు నేత్ర దానం చేయాలనుకుంటే 9966509364, 7093204537 సమాచారం అందించాలన్నారు.

# ఆవులను రోడ్లపై వదిలేస్తే తిరుపతి గోశాలకే

రాజంపేట. మేజర్ న్యూస్‌బీ పట్టణంలో ఆవులును రోడ్లపై వదిలేస్తే యజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాంబాబు హెచ్చరించారు. గోవులును రహదారులపై ఉండటం వలన పాదాచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారనీ , అలాగే రోడ్లపై ఆవులు రావడంతో ఎప్పుడు ఏం ప్రమాదాలు జరుగుతాయో అని వాహనదారులు భయ భ్రాంతులకు గురవుతున్నారనీ , అలాగే యజమానులు ఆవులను ఇంటిదగ్గర ఉంచకపోతే తిరుపతి గోసాలకు తరలిస్తామని అన్నారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి స్థానిక బాకరాపురం జయమ్మకాలనీ వాసులు భూగర్భ డ్రైనేజీ విషయమై చేసిన పిర్యాదు మేరకు ఈ సాయంత్రం మున్సిపల్ ఇంజ నీరు పబ్లిక్ హెల్త్ ఇంజనీరు తో కలిసి ఫీల్డ్ విజిట్ చేసారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు చేసే ఫిర్యాదులపై తక్షణమే స్పందించా లన్నారు. అనంతరం భాకరాపురం సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయం నందు జరుగుతున్న సర్వీసుల గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయం పరిది నందు గల ఆస్తి పన్ను,నీటి పన్ను వంద శాతం వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## అడిషనల్ డైరక్టర్ జనరల్ రాజేంద్ర చౌథుర



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ : చెట్ల పెంపకమే భవిష్యత్ తరా లకు అందించే గొప్పబహు మతి అని, పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు మేలు చేయటమే గాక వారికి ఆదర్శంగా నిలవాలని భారత ప్రభుత్వ సమా చార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరక్టర్ జనరల్ శ్రీ రాజేంద్ర చౌథురి పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యూని కేషన్, క్షేత్ర కార్యాలయం, కడప ఆధ్వర్యంలో ఎస్ కే ఆర్, అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అమ్మ పేరిట ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేం ద్ర చౌథురి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళా శాల ప్రిన్సిపల్ డా సలీమ్ బాష మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని కబ్జా అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొ న్నారు. పర్యావరణం – ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగిన ప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని తెలిపారు. కార్యక్రమంలో కడప క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి మఠం ఆల య ప్రాంగణంలో హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్న కానుకలను మంగళవారం లెక్కిం చగా 22లక్షలు 21వేయి 90 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ ఈశ్వర చారి తెలి పారు. ఈ లెక్కింపు కార్యక్రమం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి తిరుపతి దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజా పనింద్ర సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది చెన్నూరుకు చెందిన శ్రీనివాస గోవిందా సేవాసమితి చైర్మన్ అధ్యక్షులు బాలనాగిరెడ్డి వారి సభ్యులు పాల్గొన్నారు.

# అనాధలను ఆదుకోవాలి



కడప అర్బన్ మేజర్ న్యూస్: నగరం లోని పాత రిమ్స్‌లో బ్యాక్ వర్డ్ కమ్యూ నిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ(బిసి ఎల్ డిఎస్) ఎన్జీ ఓ అధ్యక్షులు సి హెచ్ విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదరణ షెల్టర్‌లో మంగళవారం శ్రీ కంతం విజయ్ విహారి పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులు వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు విజయబాబు మాట్లాడుతూ నిరాశ్రయులైన వృద్ధులు, అనాథలను ఈ ఆశ్రమం లో చేర్చుకుని వారి ఆలనా పాలనా చూడడం జరుగుతోందని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన సహాయం చేయాలని చెప్పా రు పది సంవత్సరాలుగా దీనిని నడుపుతున్నామని చెప్పారు.

## పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

### అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం



కడప కార్పోరేషన్, మేజర్‌న్యూస్: నగరంలో పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం సిబ్బందిని ఆదేశించారు. కడప నగరంలో పలు ప్రాంతాలను ఆయన సానిటరీ విభాగపు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అయన మార్నింగ్ విజిట్ లో భాగంగా శంకరాపురం, ఎన్జీవో కాలనీ, మృత్యుంజయ కుంట, కోటిరెడ్డి సర్కిల్ ప్రాంతాలను సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా శంకరాపురం నందు పారిశుద్ధ్య కార్మికుల యొక్క హాజరు పట్టికలను పరిశీలిస్తూ వారికి కేటాయించిన ప్రాంతాల నందు శుభ్రంగా చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు మురికి కాలవలను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అక్కడి సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఎన్జీవో కాలనీ నందు పెద్ద కాలువలను మలేరియా విభాగంతో వర్కు వల్ల ద్వారా సిల్టింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మృత్యుంజయ గుంట వద్ద పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండిన కమిషనర్ గారి దృష్టికి తీసుకురావాలని వారికి ఇచ్చినటువంటి యూనిఫామ్ పనిముట్లను అనగా గ్లౌస్ తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. కోటిరెడ్డి సర్కిల్ వద్ద నూతనంగా నిర్మించినటువంటి డ్రైన్ పనుల యొక్క వ్యర్థాలను తక్షణమే తొలిగించి విధంగా చర్యలు చేపట్టవలసిందిగా శానిటరీ విభాగ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఇంటింటి చెత్త స్వీకరణ 100శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని సానిడేషన్ విభాగా అధికారులకు సూచించారు. ఇంటింటి చెత్త స్వీకరణలో తడి చెత్త మరియు పొడి చెత్త వేరువేరుగా స్వీకరించేలా చర్యలు చేసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు.

## ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమానికి చర్యలు చేపట్టాలి

### పారదర్శకంగా విధులు నిర్వర్తించండి
### ఎస్.పి .హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్. మేజర్‌న్యూస్ : ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఏ.ఆర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గార్డు విధులు, ఎస్కార్ట్ విధులు, వ్యక్తిగత భద్రతా అధికారుల(పి.ఎస్.ఓ) నిర్వహించే సిబ్బంది వివరాలు ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్. ఎస్.వి కృష్ణారావును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి జి.వెంకట రాముడు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, టైటస్, ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## చెక్ డాం కాలువతో సహా కబ్జా

### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
### భూ కబ్జాదారులకు విఆర్వోల అండ
### సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు



బద్వేలు, మేజర్‌న్యూస్: భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములతో పాటు, చెక్ డాం కాలువలను సైతం చదును చేసి కబ్జా చేస్తున్నా రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు మండిపడ్డారు.మంగళవారం కబ్జాకు గురైన గతంలో డంపింగ్ యార్డ్ గా ఉన్న భూమిలో సిపిఐ బద్వేల్ రూరల్ సమితి ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ. సి కొత్తపల్లె పొలం సర్వేనెంబర్ 58 /3 లో 75 సెంట్ల ప్రభుత్వ భూమి తో పాటు సి కొత్తపల్లి నుంచి చింతలచెరువుకు పోయే చెక్ డాం కాలువను సైతం భూకబ్జాదారులు, ఆక్రమించారని చెక్ డాం కాలువలను సైతం చదును చేసి ఆక్రమిస్తుంటే రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని వారు తెలిపారు. బద్వేల్ మండలంలో భూకబ్జాదారులకు విఆర్వోల అండదండలు పుష్పలంగా ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. సి కొత్తపల్లి పొలంలో వందల ఎకరాలు కబ్జాకు గురైందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఆర్డీవో, కలెక్టర్ స్పందించి సి కొత్తపల్లె పొలంలో 1 నుంచి 90 వరకు సర్వే చేసి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను చెక్ డాంలను సైతం ఆక్రమిస్తున్న భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే బోర్డులు నాటి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం సిపిఐ నాయకులు హరికృష్ణ వినోద్ సుధాకర్ ప్రసన్న వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభిమానులపై వైసిపి నాయకులు దాడి

మొదటి పేజీ తరువాయి



కావడంతో రక్తస్రావమై వేసుకున్న షర్టు మొత్తం రక్తంతో తడిచింది. వెనివెంటనే బాధిత బంధువులు ఆనంద ఇతరులు కలిసి పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సిబ్బంది వెనువెంటనే ప్రథమ చికిత్స చేశారు. ఇది ఇలా ఉండగా వైసీపీ మూకల దాడులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. టిడిపి అభిమానులు నాయకులు ఎంత అనిగిమనిగి ఉన్న ఘర్షణకు లోన అయ్యే విధంగా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారు. కలకడ పోలీసులు వెనువెంటనే స్పందించి వైసిపి నాయకులు పై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని సిద్దయ్య నాయుడు కోరారు.





## నేర నియంత్రణపై హోమ్ మంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్

### పాల్గొన్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌లతో విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కడప జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. నేరాల నియంత్రణలో పోలీస్ అధికారులదే కీలక పాత్ర.. మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలను అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని హోమ్ మంత్రి సూచించారు. గంజాయి నిర్మూలనే లక్ష్యంగా రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుకు గట్టి చర్యలు తీసుకోవాలని హోమ్ మంత్రి ఆదేశించారు. గంజాయి కట్టడికి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు ..గిరిజన సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, ఎక్సయిజ్ శాఖలతో సబ్ కమిటీ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి శ్జి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వెంకటకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కెసి రైతులకు చిగురించిన ఆశలు

### రెండు రోజుల్లో సాగునీరు విడుదల
### రాజోలి ఆనకట్ట నుండి నీటి విడుదలకు కసరత్తు చేస్తున్న ఇరిగేషన్ అధికారులు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: శ్రీశైలం రిజర్వాయర్ వరద నీటితో నిండుకుండలా మారడంతో కేసి రైతుల సాగునీటికి మార్గం సుగమం అయింది .రెండు రోజుల్లో కెసీ ప్రధాన కాలువ, చాపాడుకాలువ కు సాగునీరు విడుదల చేసేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే చాపాడు కాలువలో కంప చెట్లు అడ్డంగా ఉన్న పూడిక తొలగిస్తున్నారు. ఈ కాలువ కింద రాజుపాళెం, ప్రొద్దుటూరు, చాపాడు మండలాలు ఉన్నాయి. 18, 452 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా ఈ కాలువను ఏర్పాటు చేశారు అలాగే కెసి ప్రధాన కాలువ కింద నంద్యాల జిల్లాలోని చాగలమర్రి మండలం, కడప జిల్లాలోని రాజుపాళెం, దువ్వూరు,చాపాడు, మైదుకూరు,ఖాజీపేట మండలాలు ఉన్నాయి.52 వేల ఎకరలకు సాగునీరు ఈ కాలువ ద్వారా అందిస్తారు.ఆది నిమ్మాయపల్లె ఆనకట్ట నుండి చెన్నూరు,వల్లూరు, చింతకొమ్మదిన్నె, కడప మండలాలకు11,860 వేల ఎకరాలకు అక్కడ ఏర్పాటు చేసిన కాలువ ద్వారా సాగునీరు విడుదల చేస్తారు ప్రస్తుతం జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి కుందూ నదిలోకి6,040 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవస్తోంది సాగునీరు విడుదల చేయడం వల్ల కెసీ ఆయకట్టు పరిధిలోని రైతులు వరి పంటను సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు ప్రస్తుతం వరి పంట సాగు రైతులకు కొంతమేర ఆశాజనకంగా ఉండడం ఈ పంట సాగుతో పశువులక పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా ఉంటుంది ఇరిగేషన్ అధికారులు సాగునీరు విడుదల చేస్తామని తెలపడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

సూర్య
www.SURYAA.com
31 బుధవారం, జూలై 2024

# విభిన్న ప్రతిభావంతులకు చేయూత అందించండి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాల్లోని విభిన్న ప్రతిభావంతుల వివిధ సమస్యల పైన అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా సాయి వికాస్ రెడ్డిని ఎన్డీఏ కూటమి ఘనవిజయంగా సాధించినందుకు వారిని ఘనంగా సత్కరించడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియో జకవర్గం అవసరమైన పరికరాలు వారి జీవనోపాధికి అవసరమైన విధి విధానాలను గురించి వారికి వివరించడం జరిగింది. వారు అందుకు స్పందిస్తూ వెంటనే నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే త్వరితగతిన పరిష్కరించడానికి సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలు అయిన వికలాంగుల ధ్రువీ కరణ సర్టిఫికెట్ జరుగుతున్న అవకతవకలు వికలాంగుల 2016వ చట్టం అమలు, సంక్షేమ పథకాలలో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించడంలోనూ, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీపై వివరించారు. ఈ అంశాలను పైన స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వికలాంగుల జీవితాలలో వెలుగును నింపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధ్యక్షుడు ధనుంజయ,పుల్లంపేట ఉపాధ్యక్షులు వాహిద్, పుల్లంపేట కోశాధికారి నరసింహులు ,పెనగలూరు అధ్యక్షుడు తిరుపాల్, రాజంపేట అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా, వెంకటప్రసాద్, తిరుమల్ రెడ్డి, చిరంజీవి, బాలాజీ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బి.కోడూరు మండలం సగిలేరు వద్ద ఉన్న బాలయోగి గురుకుల పాఠశాల యందు విద్యార్థులకు సరైన భోజన వసతి లేక, మంచి నీరు లేక, చాలా అస్తవ్యవస్థలు పడుతున్నారని ఆలిండియా సింహం రైట్స్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వంట సరిగా చేయక పోవడం, వాటర్ ప్లాంట్లు సరిగా పనిచేయకపోవడం వల్ల మంచినీరు లేక విద్యార్థుల అనేక రకాలుగా జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు బాత్రూం, లెట్రిన్ల రూములు సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. విద్యార్థులు భోజనం చేయుటకు డైనింగ్ హాల్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లను ఫలితం లేదన్నారు. అక్కడ పనిచేస్తున్న వార్డెన్ను అధికారులు ఎన్నిసార్లు మందలించిన అతని ప్రవర్తనలో మార్పు రావడం లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఇక్కడ జరుగుతున్న విషయాలపై నివేదిక తెప్పించుకొని విద్యార్థులకు సరైన భోజన వసతులు, మంచినీరును ఏర్పాటు చేయించవలసిందిగా విన్నవించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎస్.గంగన్న, చీఫ్ ఫణిరావు, పబ్లిసిటీ ఆఫీసర్ ముత్యాల ప్రసాద్రావు, సెక్రటరీ జి శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ షకీలా, సెక్రెటరీ శారద, ప్రెస్ సెక్రటరీ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో అరవ శ్రీధర్, సాయి వికాస్



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పేట గ్రామ ప్రజలు, పబ్లిశెట్టి సుబ్రహ్మణ్యం శెట్టి, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కావుటూరు మణి నాయుడు ఆహ్వానం మేరకు రెడ్డిపల్లి చెరువు కట్టపై వెలసి ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గుడి దగ్గర శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పుల్లం పేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలూరు కృష్ణమూర్తి, నేలపాటి రామచంద్రయ్య నాయుడు, చుండు ఈశ్వర చంద్ర ప్రకాష్ , నరసాపురం శివాజీ, పోలు ప్రేమ కుమార్, జి వి టైలర్,పసుపులేటి వెంకటరమణ, వర్ధన గారి ప్రసాద్ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్తులకు సేవ చేయడంలోనే సంతృప్తి

## లయన్ పి. ఖాసీం ఖాన్



కడప కల్చరల్ మేజర్ న్యూస్: మానవ సేవయే మాధవ సేవ అని సాటి మనుషులకు సేవలు అందించ డంతోనే జన్మధన్యం చేసుకోవచ్చని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సీనియర్ నేత లయన్ పి.ఖాసింఖాన్ పేర్కొన్నారు. సంస్థ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక మానస సమావేశ మందిరంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఆర్తులకు సేవలందించడంలో స్ఫూర్తి లభిస్తుందని, అర్హులైన పేదలకు సాయపడే అవకాశం వస్తుందని, దీంతో మనిషిగా మన జన్మను సార్థకం చేసుకోవచ్చన్నారు. సంస్థ నూతన అధ్యక్షులు అనంతంబొట్ల వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నూతన అధ్యక్షునిగా సంవత్స రంపాటు తాను శక్తివంచన లేకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు తన బృందం సభ్యు లందరూ సహకరిస్తారన్న విశ్వాసం ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహ కులు, సంస్థ పాస్ట్ గవర్నర్ లయన్ కె.చినపరెడ్డి మాట్లాడుతూ లయన్స్ ద్వారా విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవచ్చని, మనిషికి సాయపడే గుణం అలవడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షులు పోతుల వెంక ట్రామిరెడ్డి పదవీ బాధ్యతలను నూతన అధ్యక్షునికి అప్పగించారు. సంస్థ నూతన ఉపాధ్యక్షులుగా బోగాల కొండారెడ్డి, కార్యదర్శిగా కొండూరు జనార్ధన్రాజు, సహకార్యదర్శిగా ఎస్ఎండీ బాష, కోశాధికారిగా దేవతి రవీంద్ర నాథ్, గౌరీశంకర్, ముఖేష్ షలచే సీనియర్ లయన్ నేతలు రామచం ద్ర ప్రకాశ్, విరూపాక్షిరెడ్డి, సుధాక ర్రెడ్డి, రమేష్నాథ్రెడ్డి, పెసల శ్రీకాంత్, హరినాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. విధి విధానాలను వివరించారు. కొత్తగా చేరిన 31 మంది సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి ఈసారి మహిళా సభ్యులు ఎక్కువగా చేరడంతో మరికొందరు చేరగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, నూతన సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు

# ఆక్రమణకు గురవుతున్న కేసీ కెనాల్ భూమి



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు వద్ద గల కేసీ కెనాల్ (ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న) భూములలో కొంతమంది అక్కడ స్థలాలు కొను గోలు చేసి పక్కనే ఉన్న కేసీ కెనాల్కు సంబంధించిన విలువైన భూములను 840-బి1,841-బి1 సర్వే నంబర్లలో ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమణకు సంబంధించి అనేకసార్లు కేసీ కెనాల్కు సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని చర్చించుకుం టున్నారు.అక్కడ భూమి కలిగిన కొంతమంది రైతులు తమ పొలాలలోకి వెళ్లేందుకు దారి లేకపోవడంతో వారు కేసీ కెనాల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. చెన్నూరుకు సంబంధించిన రైతు అంబవరం భాస్కర్ రెడ్డి కేసీ కెనాల్ అక్రమ కట్టడాల పైన కేసీ కెనాల్ ఏఈ జమాల్ వలికి ఈ విషయంపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని చూసి చూడనట్లు ఉండాలని ఏఈ సూచించిన్నట్లు రైతు భాస్కర్ రెడ్డి అన్నారు.తమ పొలానికి వెళ్లేందుకు దారి లేక సదరు అక్రమ కట్టడాలు కట్టిన వ్యక్తిని అడిగితే నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో నా ఇష్టం వచ్చినట్లు ఆక్రమించి కట్టుకుంటా కేసీ కెనాల్ అధికా రులకు లేని నొప్పి నీకెందుకు అని అతనిపై దుర్భాషలాడినట్లు భాస్కర్ రెడ్డి విలేకరులకు తెలిపారు.పలుసార్లు ఈ విషయమై కేసీ కెనాల్ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు చర్యలు తీసుకోవడం పై భాస్కర్ రెడ్డి కేసీ కెనాల్ అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయమై ఆయన గ్రీవెన్స్ సెల్ ద్వారా కేసీ కెనాల్ అధికారులపైఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీనిపై సర్వే నిర్వహించా లని కోరినప్పటికీ కేసీ కెనాల్ అధికారులు కాలయాపన చేస్తున్నారని భాస్కర్ రెడ్డి ఆరోపించారు.ఈ విషయమై విలేకరులు కేసీ కెనాల్ ఏఈ జమాల్ వల్లిని వివరణ అడగగా ఆయన స్పందిస్తూ ఈ విషయమై తమకు ఫిర్యాదు అందడం వాస్తవమని దీనిపై సర్వే నిర్వహించాలని చెన్నూరు తహసీల్దార్ కు తెలపడం జరిగిందని ఆయన తెలిపారు.తమకు కేసి కెనాల్ కు సంబంధించిన పనులు ఉన్నందున ఆగస్టు 3వ తేదీ శనివారం అక్రమ కట్టడాలను పరిశీలించడమే కాకుండా దీనిపై సమగ్ర విచారణ చేపడతామని కేసీ కెనాల్కు సంబంధించిన భూ సర్వే నిర్వహించి తమ హద్దులను ఏర్పాటు చేయడమే కాకుండా అక్రమ కట్టడాల దారులపై చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు. కేసీ కెనాల్కు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా సరిహద్దులు ఏర్పాటు చేసి కాపాడవలసిన అవసరం ఉందని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విరబూసిన బ్రహ్మ కమలం



పీలేరు మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం ప్రకాశం రోడ్డులో ఉన్న సీ.సుబ్రహ్మణ్యం అలియాస్ షామియానా మణి, సీ.లక్ష్మీదేవి దంపతుల వాకిట్లో మంగళవారం అర్ధరాత్రి 8 బ్రహ్మకమలం పుష్పాలు విరబూసాయి. బ్రహ్మ కమలం పుష్పాలు పైదంపతుల వాకిట్లో ప్రతి సంవ త్సరం ఆగస్టులో విరభూస్తాయి. ఇది హిమాలయ పర్వతాలు, మరియు ఉత్తర ప్రదేశ్, ఉత్తర బర్మా, టిబెట్, నేపాల్, దక్షిణ చైనా దేశాలలో కనబడుతుంది. బ్రహ్మకమలం ఉత్తరాఖండ్ రాష్ట్రీయ పుష్పము. ఈ మొక్కను "కింగ్ ఆఫ్ హిమాలయన్ ఫ్లవర్" అని అంటారు. ఈ మొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయి. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలంపై బ్రహ్మ దేవుడు కూర్చుని ఉంటాడు. బ్రహ్మ కమలం ఒక ఖగోళ పుష్పం, ఇది సంవత్స రంలో ఒక రాత్రి మాత్రమే వికసిస్తుంది. ఈ పుష్పించే వివిధ కారణాల వలన శుభప్రదంగా పరిగణించబడుతుంది ఆయుర్వేదం ప్రకారం అనేక ఔషధ ప్రయోజనాలను కలిగి ఉంది.

# కెజిబి విద్యార్థులకు మెడికల్ చెకప్



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించిన వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫణింద్ర, డాక్టర్ ప్రసన్నలక్ష్మిలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలోని విద్యార్థినిలకు హెచ్బి టెస్ట్ చేసి, పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి కి కావలసిన మందులు ఇచ్చారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు, సీజనల్ వ్యాధులు మన దరిదాపులకు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, కార్యక్రమంలో కేజీబీ ప్రిన్సిపాల్ నసీం మునిషా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్లూరు ఇన్చార్జ్ తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ



అట్లూరు, మేజర్ న్యూస్ : అట్లూరు మండల ఇన్చార్జ్ తాహశీల్దారుగా రవిశంకర్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీపై పుట్టపర్తి జిల్లా నుండి అట్లూరు మండల తాహశీల్దారుగా వచ్చిన ఎం. వేణుగోపాల్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడటంతో రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దారులను తిరిగి సొంత జిల్లాలకు బదిలీలను చేపట్టింది అందులో భాగంగా ఆయన సోమవారం వరకు విధులు నిర్వహించి తిరిగి సత్యసాయి జిల్లాకు బదిలీ పై వెళ్లారు అట్లూరు మండల డిప్యూటీ తాహశీల్దారుగా పనిచేస్తున్న రవిశంకర్ను ఇంచార్జ్ తాహశీల్దార్గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి ఆయన మాట్లాడుతూ అట్లూరు మండల ప్రజలకు సేవలు అందించేందుకు ముందుంటానని ప్రజల సమస్యలు అవసరాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలియజేశారు

# ప్రభుత్వ హాస్పిటల్ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాల పనితీరును ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు తనిఖీ చేశారు రోగులకు ఇక్కడ పనిచేసే సిబ్బంది ఎలాంటి ఇబ్బంది కలిగించకూడదని అందరికీ మంచిగా వైద్యం చేయాలని వారికి సూచించారు రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు దేవుళ్లకు ప్రతిరూపమని ఎవరికైనా ఆరోగ్య సమస్య వస్తే మొదటి వెళ్ళేది డాక్టర్ దగ్గరికి వెళ్లి అలాంటి వృత్తిలో ఉన్న మీరు ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిన మీకు కచ్చితంగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పని చేయాలని అందుకు తమ వంతు ఎలాంటి సహకారం అందించాలన్నా కూడా అందించడానికి ఎప్పుడూ కూడా ముందుంటామని ఆయన తెలియ జేశారు ఈ కార్యక్రమంలో రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ పోలోపల్లి ఎక్స్ ఎంపీటీసీ శివ టిడిపి నాయకులు కాకర్ల నాగార్జున జనసేన నాయకులు మాదాసి నరసింహ బిజెపి నాయకులు ఆకేపాటి వెంకటరెడ్డి తెలుగుదేశం యువ నాయకులు చంగల రాయుడు ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు

# అధిక పన్నుల భారానికి గత ప్రభుత్వమే కారణం

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: అధిక పన్నుల భారానికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమని టిడిపి నాయకులు చంద్రశేఖర్, ఎస్ వలి, బోనం, సిలాన్, మహబూబ్ బాషా, ప్రతాప్, గంగరాజు, చినబాబు, సిలాన్, శేఖర్, వేణుగోపాల్, శీను, మొయిద్దిన్ ఆరోపించారు. కడప నగరంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నిన్న వైకాపా కార్పొరేటర్లు పన్నుల విషయంపై పెట్టిన ప్రెస్ మీట్ గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తొడు కున్నట్టు ఉందన్నారు. గత ప్రభుత్వం అద్దె ఆధార పన్ను విధానాన్ని రద్దు చేసి విలువ ఆధార పన్ను విధానాన్ని తీసుకురావడం ఈ అధిక పన్నుల భారానికి కారణం కాదా అని వైకాపా నాయకులకు సూటిగ ప్రశ్నించారు. జి.ఒ ఎం ఎస్ నెం.198 (18/10/2022), జిఒ ఎంఎస్ .నెం.39 (21/03/2023) కడప మాస్టర్ ప్లాన్ విడుదల చేసి తీరా ఇపుడు అధికారులపై నెట్టడం సముచితం కాదు అని తెలిపారు. చెత్తమీద పన్ను , ఖాళీ జాగాలపై పన్ను , పెనాల్టి విధానాన్ని ప్రజలపై రుద్దిన ఈ వైకాపాకు మాట్లాడే నైతిక హక్కు లేద న్నారు. తెదేపా ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలిగించే నల్ల చట్టాలను రద్దు చేస్తుందని ఇది వరకే చెత్త పన్ను, లాండ్ టైట్లింగ్ చట్టాలను రద్దు చేసిందని తెలిపారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు మాట్లాడితే బాగుం టుందని వారు హితవు పలికారు.

# పేద, మధ్యతరగతి ప్రజల పక్షపాతి చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఏమీ లేవని ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల కట్టించాలని ఉద్దేశంతో 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు పిఎంఏవై కింద కేంద్రం వాటా 1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి 50,000 వేలు,పట్టణ ప్రాంతాల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని,తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది అన్నారు.కానీ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక పేదల కలలపై నీళ్లు పోసిందన్నారు.పేదలకు అందరికీ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇల్లు మీరే కట్టుకోవాలని మాట తప్పారన్నారు. అంతేకాకుండా కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన 5 వేల కోట్ల రూపాయలను కూడా వైకాపా ప్రభుత్వం దారిమల్లెచెందనిఇళ్ల స్థలాలకు పట్టణాలలో 1.5 సెంటు గ్రామాలలో రెండు సెంట్లు టిడిపి ఇవ్వగా,జగన్ రెడ్డి సెంటుకే కుదించాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. సతీష్ కుమార్ రాజు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు,బోయపాలెం వార్డు -5 అధ్యక్షులు తేజాల ఆనంద్, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, యువ నాయకులు పస్తివారిపల్లె రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆడి కృత్తిక శాంతి హోమ పూజలు



కడప కల్చరల్,మేజర్‌న్యూస్: నగరంలోని మునిసిపల్ హైస్కూల్, ఆకుల వీధి వద్ద ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి,శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వరీ దేవస్థానంలో మంగళవారం కార్యనిర్వహణా ధికారి (ఈవో) ఎ. శ్రీధర్ ఆద్వర్యంలో శ్రీ సుబ్రమణేశ్వర స్వామి ఆడి కృత్తిక సర్ప శాంతి పూజలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈవో శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ సుబ్రమణేశ్వర స్వామి ఆడి కృత్తిక సందర్భంగా పంచామృతాభి షేకం, సహస్ర నామం, నాగ దోషం, కుజదోషం ఉన్నవారికి శాంతి హెూమాలు జరిగాయని చెప్పారు అనంతరం ఆలయ అర్చకులు పిడతల మురళీ కృష్ణ శర్మ, పిడతల గోపాల కృష్ణ శర్మ లు మాట్లాడుతూ ఉదయం 8:30 గంటల నుండి గణపతి పూజ, పుణ్యాహవా చనం, రాహు, కేతు, వివాహ, విద్య, వ్యాపారం, ఆరోగ్య, ఉద్యోగ, సంతానం, కుజదోషం, సర్పదోష, ఋణబాధ శతృపీడ నివాణార్థం ప్రత్యేక అభిషేకాలు, హెూమ శాంతి పూజలు జరిగాయని చెప్పారు అనంతరం భక్తులకు అన్న దానం చేయడం జరుగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఉమేష్, నాగరాజు, మస్తాన్ రావు, ప్రభాకర్, రఘు స్వామి తోపాటు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్రీ ముసుగులో ధన దోపిడి

మొదటిపేజీ తరువాయి

అర్థం మారిపోతున్నదని పలువురు మేధావులు అంటున్నారు. కాసులకు కక్కుర్తిపడి అవుట్ సోర్సింగ్ సిబ్బంది అంబులెన్స్ వారిని తప్పుదోవ పట్టించి సోమ్ము చేసుకుంటున్నారు.

**రెఫర్ చేసేది ఒక చోటికి... వెళ్లేది మరొక చోటికి...**

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాదాల బారిన పడి వస్తే ఇక్కడి వైద్యులు పరీక్షించి తిరుపతి, కడప ప్రాంతాలకు రెఫర్ చేస్తుంటారు. రెఫర్ చేసేది ఒక చోటికి అయితే ఉచిత అంబులెన్స్ ప్రైవేటు ఆసుపత్రులకు తీసు కుని వెళ్లి సొమ్ము చేసుకుంటున్నారని తెలిసింది. ఈ తంతు అంతా ఆసు పత్రిలో పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బంది చక్రం తిప్పుతున్నారని తెలిసింది. అంతే కాకుండా రాయచోటి ఆసుపత్రిలోని ఉచిత అంబులెన్స్ లు ఎన్ని ఉన్నా అవి ఇతర ప్రాంతాలకు వెళ్లితే ఆ అంబులెన్స్ డ్రైవర్లు ఇక్కడ పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మామూళ్లు ఇవ్వాల్సిందే. తిరుపతికి ఉచిత మనం అంబులెన్స్ వెళ్లితే ఆ డ్రైవరు రూ.500, కడపకు వెళ్లితే రూ.200, బెంగు ళూరుకు వెళ్లితే రూ.1200, నెల్లూరుకు వెళ్లితే రూ.500 ఇవ్వాలని అవు ట్ సోర్సింగ్ సిబ్బంది హుకుం జారీ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతే కాకుండా వెలూరు, బెంగుళూరు ప్రాంతాలకు వెళ్లితే డబ్బుతో పాటు మద్యం కూడా ఇవ్వాల్సి ఉంటుందని సమాచారం.

**మూడు పువ్వులు... ఆరు కాయలుగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది...**

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నారని సమాచారం. ఆసుపత్రి లో పనిచేసే స్వీపర్లు దగ్గర నుంచి పోర్టుమార్టం చేసే సిబ్బంది వరకు అందరు మామూళ్లు మత్తులో జోగుతున్నారని పలువురు రోగులు అంటున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్యుల దగ్గరకు తీసుకెళ్లి మందులు ఇప్పించిన తర్వాత టీకి అయినా పది రూపాయాలు డబ్బులు ఇవ్వండి అని అడుగుతు న్నట్లు తెలిసింది. అంతే కాకుండా పోర్టుమార్టం చేసే సిబ్బంది కూడా వేలలో దండుకుంటున్నారని పలువురు అంటున్నారు. ఈ విధంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేస్తున్నారంటే ఆసుపత్రి సూపరింటిండెంట్ ఎమి చేస్తున్నారని పలు వురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో ఏమి జరిగిన అదే సూపరింటిండెంట్ బాధ్య త కాబట్టి అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఏమి చేస్తున్నారు. వైద్యులు సరిగా పనిచే స్తున్నారా, ఇతర త్రా సిబ్బంది సరిగా పనిచేస్తున్నారా అనేది ఒక్క సారి తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏమి పట్టనట్లు ఉంటే చివరకు ఆసుప త్రిలో ఏమి జరిగినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు మేధావులు అంటున్నారు.

# జీవో నెంబర్ 17 ను రద్దు చేయాలి

**కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారు**



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: నగరంలోని స్థానిక కాంప్లెక్స్ నందు భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికుల సంఘం సీనియర్ నాయకులు రాధాకృష్ణతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్యలపై చర్చించారు. చాలా కాలంగా ఉపాధి లేక ఇంటి బడుగలు కరెంట్ బిల్లులు, పిల్లల స్కూల్ ఫీజు లు, డ్వాక్రా మహిళా కంతులు చెల్లించటానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రధాన కార ణంగా ఇతర ప్రాంతాల నుండి కార్మికులు ఇక్కడికి రావడంతో సమస్యలు తీవ్ర మయ్యాయని ఆవేదన వెల్లువొచ్చారు. కార్మికులకు ఇలాంటి భవనాలు లేని కారణంగా బస్టాండు, ఉండడం కారణంగా పోలీసులతో అవమానం పడుతూ ఇబ్బందులు గురవుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడు తూగత ప్రభుత్వ హయాంలో నిర్మాణం దెబ్బ తినడంతో ఒక తాపీ మేస్త్రి లే కాకుండా కార్పెంటర్స్, పెయింటర్స్, ఎలక్ట్రిషన్, కాంక్రీట్ ఇటుకలు ఇసుక రవాణా మోషే లాంటి అనేకమంది కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించా రు. కార్మికుల సమస్యలపై నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయపరమైన కోరికలు తీర్చాలని వారు కోరారు. నిర్మాణ రంగాన్ని బలోపేతం చేసి కార్మి కులకు ఉపాధి కల్పించి జీవో నెంబర్ 17ని రద్దు చేసి సంక్షేమ బోర్డును పున రుద్ధరించాలన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా ఉచితంగా పనిముట్లను అందించి వృత్తి పరమైన సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు బాలుడు, రామాంజనేయులు, నాగరాజు, వెంకట రాముడు, మహేష్, బ్రహ్మం, కిట్టయ్య, రామకృష్ణ, రమణ, శ్రీనివాసులు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమై చర్యలు చేపట్టండి

**ముద్దనూరు మండలం మీట్**



ముద్దనూరు,మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారానికై అధికారులు చర్యలు చేపట్టాలని ముద్దనూరు ఎంపీడీవో పేర్కొన్నారు.మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ముద్దనూరు మండల ఉపా ధ్యక్షురాలు రేణుక ఆధ్వర్యంలో ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి శాఖల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను సభ ముందుకు వచ్చి తెలిపారు. మం చినీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపడం జరిగింది.విద్యాశాఖ ద్వారా విద్యార్థులు కల్పిస్తున్న సౌకర్యాలను ఆ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి 2 నాగేశ్వర్ నాయక్ ఇక్కడ సభ ముందు వివరించారు. పశువులకు సోకే వివిధ రకాల జబ్బుల పైన అప్రమత్తంగా ఉండి సకాలంలో పశువులకు టీకాలు వేయించాలని పశు వైద్యులు వాస శ్రీనివాస తెలిపారు.గొర్రెలు, మేకలకు సోకే నీలి నాలుక, నోటి పుండ్లు తదితర వ్యాధులకు సంబంధించి టీకాలు కచ్చితంగా వేయించాలని తెలిపారు.అలాగే ఆవులు ఎద్దులు, కోడెదూ డలు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండి టీకాలు వేయించుకోవాలని లేక పోతే పశువుల పెంపకం దారులు నష్టపోతారని వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగాయి మండల సర్వసభ్య సమావేశానికి మండల అధికా రులు కచ్చితంగా హాజరు కావాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.గ్రామీణ నీటి సరఫరా ,ఆరోగ్యం,గృహ నిర్మాణం, విద్యుత్,వ్యవసాయం, ఐసిడిఎస్, వెలుగు,ఉపాధిహామీ, తదితర శాఖలకు చెందిన అధికారులువారి శాఖ ఆధ్వర్యంలో జరిగే పనులను వివ రించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అది కారులు పాల్గొన్నారు.

# మహిళా మార్టులో 15 నుండి 20 లక్షల స్వాహా

మొదటిపేజీ తరువాయి



ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు లెక్కచారాలు ఎందుకు చూడలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. గతంలో ఉన్నవారు కూడా లక్షల రూపాయలు స్వాహా చేయడం వారిని మళ్లీ పిలిపించి వారిపై కేసులు పెట్టి డబ్బు వసూలు చేయడం జరిగిందన్నారు. మహిళా మార్ట్ లో డబ్బులు గోల్మాల్ చేసిన వారిపై కేసు ఎందుకు నమోదు చేయలేదు అని ఆయన ప్రశ్నించారు. మార్ట్ కు సంబంధించి ఇంతవరకు ఒకసారి కూడా ఆడిట్ చేయలేదన్నారు. జగనన్న మార్ట్ కు పెట్టుబడి మహిళా సభ్యులందని లాభాలు మాత్రం మార్టు సిబ్బందికి అన్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడని సామెత ఈ మార్ట్ ను చూస్తే గుర్తుకొస్తుందని ఆయన అన్నారు. ఈ లెక్కలపై అధికారులతోవిచారణ జరిపిస్తామని ఆయన అన్నారు. మహిళా మార్ట్ పేరును చంద్రన్న మహిళ మార్టుగా పేరు మార్చాలని ఆయన తెలిపారు. ఆ మహిళ మార్ట్ లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫొటో లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే మహిళా మార్కు చంద్రన్న మార్ట్ పేరుతో బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గతంలో శ్రీనిధి డబ్బులను ఆన్ మేటర్స్ లక్షలు రూపాయలు చేయడం జరిగిందన్నారు. వీటన్నిటిపై విచారణ జరిపించి దోషులను కచ్చితంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీవీ రమణ, బొజ్జ మైసూరా రెడ్డి, గంగిరెడ్డి,మహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, లోకేష్, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగులో టెట్, డి ఎస్సికి కోచింగ్ సెంటర్ ప్రారంభించినట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు సుబ్బరాజు యాదవ్ తెలియ జేశారు. దూర ప్రాంతాలకు కోచింగ్ వెళ్ళలేని వారు ,ప్రైవేటు స్కూల్ లో పని చేసే వారి కోసం సాయంత్రం సమయం లో అతి తక్కువ ఫీస్ తో కోచింగ్ అందించడం జరుగుతుందని సుబ్బరాజు యాదవ్ తెలియ జేశారు. టెట్, డిఎస్సికి సన్నద్ధం అయే వారు ప్రణాళికతో కష్ట పడి సబ్జెక్టులను విశ్లేషించి చదవాలని తెలిపారు. గతంలో ఎన్నటు లేని విధంగా 16,000 పోస్టులతో మెగా డీఎస్సీ ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతుందని ఈ మెగా డీఎస్సీ అవకాశాన్ని బీఈడీ ,డిఎడి అభ్యర్థులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. తాము ఇచ్చే కోచింగ్ స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి, టెట్, డీఎస్సీ ప్రణాళికతో అందిస్తున్నామని తెలిపారు. కోచింగ్‌కు హాజరు కావాలనుకునేవారు జమ్మలమడుగు నగరం బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి ఎస్ఎస్ఆర్ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

## గుజరి మండీలో అగ్ని ప్రమాదం

### రూ. 2 లక్షల ఆస్తి నష్టం



మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం, గొల్లపల్లి రింగ్ రోడ్డు లోని ఓ గుజిరి మండిలో సోమ వారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగింది. అగ్నిమాపక అధికారి శివప్ప, టూ టౌన్ సిఐ యువరాజ్ తెలిపిన వివరాలు.. స్థానిక గొల్లపల్లిలో కాపురం ఉంటున్న సయ్యద్ హుస్సేన్ గుజరీ వ్యాపారం చేస్తున్నాడు. రాత్రి10 గంటల ప్రాంతంలో కరెంట్ షాక్ సర్క్యూట్ వలనో లేక ఎవరైనా సిగరెట్ తాగి పడేయం కారణంగానో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో మండిలోని సామాగ్రి కాలిపోయింది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ సీఐ యువరాజు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సుబ్రహ్మణ్యం స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేక హోమం



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రామాపురం క్షేత్రంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వార్లకు ఆలయంలో మంగళవారం ఆషాడ కృత్తికను పురస్కరించుకొని సుబ్రహ్మణ్యం స్వామివార్లకు శాస్త్రోక్తంగా అభిషేక హోమము జరిపించారు, ఈ సందర్బంగా స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు..

## గడ్డివామీ దగ్ధం, లక్ష మేర నష్టం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక రాజాతోట ప్రాంతంలో శ్రీనివాసులు అనే వ్యక్తికి సంబంధించిన గడ్డివామి దగ్ధమయింది. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటిచ్చినట్లు బాధితుడు వాపోయాడు. ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో విషయం తెలుసుకున్న స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. సిబ్బంది ఫైర్ ఇంజన్ తీసుకొచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే గడ్డివామీ పూర్తిగా కాలిపోయింది. దీంతో లక్ష రూపాయలు మేర నష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీనివాసులు వాపోతున్నాడు. ఇది ఆకతాయల పనేనని అంటున్నారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూడాలని వేడుకుంటున్నాడు.

## మినుము పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలం లోని వెలిదండ్ల రైతు సేవ కేంద్రం పరిధిలో మినుము పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ప్రస్తుతం మినుము పంట 40 రోజుల దశలో ఉందని మినుము పంటకు మారుకా మచ్చల పురుగు ఉందని రైతులకు వివరించారు. నివారణ చర్యగా తయోడికార్బ్ లీటర్ నీటికి 1 గ్రామ్ లేదా ఆసిఫేట్ లీటర్ నీటికి 1 గ్రామ్ కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఆర్బికే విఏఏ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## ఫారుఖ్ షుబ్లినీ కలిసిన మైనార్టీ నాయకులు



రాజంపేట, మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఫారుఖ్ షుబ్లి గార్లతో మంగళవారం విజయవాడలోని తన సొంత నివాసంలో కలిసిన రాజంపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం, పట్టణ తెలుగు దేశం పార్టీ మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి షేక్ కరీం, జగన్ సర్కార్‌లో మైనారిటీలపై జరిగిన దాడులు, హత్యాచారాలను ఎండగడుతూ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ద్వారా బాధితుల తరపున పోరాడి వారికి అండగా నిలిచి న్యాయం ఇప్పించిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఫారుఖ్ షుబ్లి గారిని ఘనంగా సత్కరించడం జరిగింది, అనంతరం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి సంబంధించి చాలా విషయాలు చర్చించడం జరిగింది, ఫారుఖ్ షుబ్లీ అబూబకర్‌ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, షేక్ కరీంని రాజంపేట నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.

## యురేనియం ఖనిజం ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన ఐఐఐటి విద్యార్థులు



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యు సి ఐ ఎల్ ప్రాజెక్టు లోని యురేనియం ఖనిజం ప్రాసెసింగ్ యూనిట్‌ను ఐఐఐటి విద్యార్థులు సందర్శించారు.దాదాపు 48 మంది విద్యార్థులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్, ఐఐఐటీ కడప నుండి రెండు ఫ్యాకల్టీలు యురేనియం తుమ్మలపల్లె యూనిట్‌లోని యురేనియం ధాతువు ప్రాసెసింగ్ సౌకర్యాలను సందర్శించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ 2024లో యురేనియం 70 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్లాటినం జూబ్లీని గ్రాండ్‌గా జరుపుకోవడానికి యురేనియం ప్రాజెక్టు ఫ్లాగ్‌షిప్ కింద అనేక ఈవెంట్‌లు నిర్వహించబడుతున్నాయి. కళాశాల యొక్క ప్రసిద్ధ పాఠశాలల విద్యార్థుల సందర్శనలు ముఖ్యమైన ప్రణాళికాబద్ధమైన కార్యక్రమంలో ఒకటి అని వారు అన్నారు. ఈ సందర్శనల వెనుక ఉన్న ప్రధాన కారణం దేశం యొక్క పురోగతి మరియు అభివృద్ధిలో డిఏఈ యొక్క సహకారం గురించి యువకులకు అర్థమయ్యేలా ఎన్.వి.రాజేష్, పి.కె.నాయక్ వివరించారు. విద్యార్థులు 70 సంవత్సరాల నుండి సహకారం విజయాలపై డిఏఈ ప్రతినిధులు చేసిన వీడియోలను వీక్షించారు. అలాగే అమ్జద్ అలీ,విపిన్ కుమార్ శర్మ వరుసగా గని మరియు మిల్లులో ఖనిజాల ప్రాసెసింగ్‌పై ప్రదర్శనను విద్యార్థులకు ఇచ్చారు. అనంతరం డి జి యం సుమన్ సర్కార్ విభాగాధిపతి విద్యార్థులకు స్వాగతం పలికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కడప ప్రతినిధులకు జ్ఞాపికను అందజేశారు. ఐఐఐటి యొక్క ప్రొఫెసర్లు కూడా విజయవంతమైన సందర్శన కోసం గొప్ప ఏర్పాట్లు చేసినందుకు యు సి ఐ యల్ నిర్వహణ పట్ల తమ ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. కె.నాగరాజు మరియు అతని బృందం విద్యార్థులందరికీ మెమెంటో మరియు బ్రోచర్లు అందించారు. అధునాతన సాంకేతిక పురోగతిని చూసి విద్యార్థులు మరియు ప్రొఫెసర్లు చాలా ఆశ్చర్యపోయారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, ఎన్వి రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, చంద్రశేఖర్, సురేష్, టిసిఎస్ రెడ్డి, ఎల్.కోటేశ్వరరావు, భద్రదాస్, హిమాన్షు తివారీ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు సూపరింటెండెంట్ (మిల్లు) విపిన్ కుమార్ శర్మ యాంకరింగ్ చేశారు.

## నూతన పంట పద్ధతులపై అవగాహన కల్పించాలి

### పత్తి పంట సాగును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



వేంపల్లె,మేజర్‌న్యూస్: రైతు సందేహాలు నివృత్తి చేస్తూ, నూతన పంట పద్ధతులపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఏ.నాగేశ్వర రావు సూచించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్, సిబ్బందితో కలిసి తాళ్లపల్లె రైతు సేవ కేంద్ర పరిధిలోని పత్తి పంటల సాగును ఆయన పరిశీలించారు. అలాగే ప్రతి రోజు పంటపొలాల్లోకి సందర్శించి రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా రైతులకు తగిన సలహాలు సూచనలు చేయాలన్నారు. అలాగే ప్రతి రైతు జీరో బడ్జెట్ నెచురల్ ఫార్మింగ్ పద్ధతిలో వ్యవసాయం అవలంభిస్తే ప్రకృతిని కాపాడుకోవడమే కాకుండా ఆరోగ్యకరమైన పంటను పండించవచ్చన్నారు. అంతేకాకుండా నీమస్త్రం తయారిని పరిశీలించి, ఉపయోగాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడిఏ రమణారెడ్డి, ఏఓ నాగభూషణరెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ

గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండల ప్రజాపరిషత్, అభివృద్ధి అధికారి ఆర్.రాధాకృష్ణన్ పత్రిక ప్రకటన తెలిపారు.గోపవరం మండల పరిధిలోని ఆరు గ్రామ సచివాలయాల్లో పింఛనుదారులకు 2663 మందికి రూ.11054500.00లను ఆగష్టు 1వ తేదీన ఉదయం 6.00 గంటల నుండి సంబందిత గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తామన్నారు. కనుక మండల పరిధిలోని పించనుదారులు అందరు ఆగష్టు ఒకటవ తేదీన ఉదయం 6.00 గంటల నుండి ఇంటి దగ్గర అందుబాటు ఉండి పించను తీసుకొనవలసినదిగా కోరడమైనది. జూన్ 2024 నెలకు సంబందించి 2684 మందికి జూలై ఒకటివ తేదీన పించను పంపిణీ చేయగా అందులో 21 మందిని (19 మంది మరణించడం జరిగినది, ఒకరు కువైట్ పోవడం జరిగినది. ఒకరు ఇతర ప్రాంతమునకు బదిలీ చేయడం జరిగినది) వివిధ కారణముల వలన తొలగించగా మిగిలిన 2663 మందికి ఆగష్టు 1వ తేదీన ఉదయం 6.00 గంటల నుండి సంబందిత గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తామన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వేముల, మేజర్‌న్యూస్: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పుల లో మంగళవారం ఉదయం మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆద్వర్యం లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేశారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే గా పాటించాలని కోరారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడలనీ,చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా చూసుకోవాలని, మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ వీణా కుమారి ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ, ఆశా కార్యకర్త శాంతి పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో

# తెలుగు తమ్ముళ్ల రచ్చరచ్చ

**ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గగ్గోలు**
**వలస నాయకులకే ప్రాధాన్యత అంటూ పోస్టులు**
**అన్ని ప్రాంతాల నుంచి సోషల్ మీడియాలో వెలుస్తున్న అసంతృప్తి**
**నాయకుల తీరుతో నష్టపోతున్నాం అంటున్న తెలుగు తమ్ముళ్లు**
**అధిష్టానం గుర్తించాలంటూ వేడుకోలు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం రెండు నెలలు అవుతుంది. అయితే ఈ రెండు నెలల్లోనే తెలుగు తమ్ముళ్లలో కొత్త భయం పట్టుకుంది. ఆ భయాన్ని ఎలా వ్యక్తపరచాలో తెలియక తమ అసంతృప్తిని సోషల్ మీడియా వేదికగా తెలుగు తమ్ముళ్లు వెళ్లగక్కుతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా తెలుగు తమ్ముళ్లు తాము నిరాదరణకు గురవుతున్నామని, వలస నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ టిడిపి కోసం ఇన్నేళ్లు కష్టపడుతున్న వారికి అధికారం వచ్చిన ఎటువంటి ప్రాధాన్యత ఉండడం లేదని బహిరంగంగానే కష్టపడి పనిచేసిన అనేకమంది నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియాలో తమ అసంతృప్తిని వెళ్ళగక్కుతున్నారు. ఇది ఎంతలా పాకుతుంది అంటే కొన్ని మండలాలలో అధికారుల నిర్ణయాలను కూడా తెలుగు తమ్ముళ్లు వ్యతిరేకించే అంతలా పరిస్థితి తయారయింది. మరి అధికారం వచ్చి రెండు నెలలు కాకుండానే ప్రతిపక్షంతో పోట్లాడాల్సిన తెలుగు తమ్ముళ్లు తమ ఉనికి కోసం పోట్లాడుతుండడం పోరాడుతుండడం చూస్తుంటే మరి నిజంగానే వలస నాయకుల ప్రాధాన్యతతో నిజమైన తెలుగు తమ్ముళ్లకు అన్యాయం జరుగుతుందా అనే అనుమానం ప్రతి ఒక్కరిలో కలుగుతుంది. మరి కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి కాకుండా అవకాశవాద రాజకీయాలకు ఆయువు పట్టుగా మారిన వలస నాయకుల పెత్తనంతో కుదేలు అవుతున్న పసుపు క్యాడర్ను మరి పార్టీ రక్షించుకుంటుందో లేదో చూడాలి.

**నాయకుల స్వార్థానికి కార్యకర్తలు బలి**

నాయకులు తమ వర్గాన్ని పెంచి పోషించుకునేందుకు తెలుగు తమ్ముళ్లను కాకుండా వలస నాయకులను ప్రోత్సహిస్తూ వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారినే ప్రచారానికి వినియోగిస్తుండడంతో తెలుగు తమ్ముళ్లు తీవ్రంగా మదన పడుతున్నారు. అసలు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పనిచేసింది ఎవరు, ఇబ్బందులు పడింది ఎవరు, పార్టీ కోసం కేసులు ఎదుర్కొన్నది ఎవరు అని చూడకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే కొందరు నాయకులు కష్టపడ్డ వారిని పక్కన పెట్టి తమకు భజన చేసే వలస నాయకులను ప్రోత్సహిస్తున్నందంతోనే ప్రస్తుతం తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తి వెల్లగక్కుతున్నారు. మరి కొందరి నాయకుల స్వార్థానికి పార్టీకి వెన్నుముకను విరిచేస్తే రాబోయే కాలంలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ఏ విధంగా ముందుకు వస్తారో అర్థం కాని పరిస్థితిలా ప్రస్తుత రాజకీయం తయారయింది. వైకాపా పార్టీలో బాగా అడ్డదారిలో సంపాదించిన కొందరు తమ సంపాదనను కాపాడుకునేందుకు టిడిపిలోకి రావడం, బాగా సంపాదించుకొని ఉండటంతో బ్యానర్ల రూపంలోనో, కార్యక్రమాల రూపంలోనో, బహుమతుల రూపంలోనో నాయకులను మచ్చిక చేసుకోవడంతో నాయకులు కూడా తమకు బాగా శబ్దం వచ్చేలా భజన చేసే వలస నాయకుల వలలో పడిపోయారు. అందరూ కాకపోయినా కొందరు నాయకులు మాత్రం వలస నాయకులకే ప్రాధాన్యత ఇస్తూ టిడిపి కోసం కష్టపడ్డ వారికి మాత్రం ఏ విషయంలోనూ సహకరించకుండా కన్నీళ్లు మిగిలిస్తున్నారు. మరి కార్యకర్త కష్టాలను తీర్చేలా టిడిపి అధినేత, యువనేత త్వరితగతిన చర్యలు చేపడితే భవిష్యత్తులో కూడా పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలు ధైర్యంగా పనిచేయగలుగుతారు, లేదంటే పనిచేసిన ఫలితం లేకపోతే ఎవరూ మాత్రం ఎందుకు పని చేయాలి అనుకుంటారు అలా అనుకుంటే మాత్రం భవిష్యత్తులో టిడిపికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికైనా అలా వలస నాయకులను ప్రోత్సహిస్తూ టిడిపి కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వని నాయకులపై గట్టి చర్యలు తీసుకోవడమో లేక వారు టిడిపి కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయడం అధిష్టానం చేయాలి. లేదంటే గెలిపించిన కార్యకర్తే ఓటమిని కూడా రుచి చూపించగలడనేది గత చరిత్ర నిరూపించిన సత్యం. మరి అవకాశవాదులకు చెక్ పెట్టి తెలుగు తమ్ముళ్లకు న్యాయం జరిగేలా చూడాలనీ, సోషల్ మీడియాలో రోజురోజుకు అధికమవుతున్న తెలుగు తమ్ముళ్ల ఆర్తనాదాలు గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులలో అధికారులు అలసత్వం వీడాలి

### శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనుల విషయంలో అధికారులు అలసత్వం వీడాలని శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శేఖర్ యాదవ్ అధ్యక్షతన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామీణ ప్రాంతాల రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి బాటలో పైనించేలా చేయాలని తెలిపారు. పర్యవేక్షణ చేస్తూ ఉపాధి హామీలను పరిశీలించాల్సిన అధికారులు పట్టణాల్లో నివాసం ఉంటూ గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వీటిని సహించేది లేదన్నారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ఉపాధి హామీ పనులను పరిశీలించి ఏ మేరకు పనులు జరుగుతున్నాయో నివేదికలు తయారు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికితేవాలన్నారు. తాము ప్రభుత్వం తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులతో మాట్లాడి ఉపాధి హామీ పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు సబ్సిడీ గురించి తెలియజేయాలన్నారు. ప్రస్తుతం ఉద్యోగులు నామాత్రపు సభలు మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. రైతు కష్టానికి ఫలితం వచ్చేలా చూసే బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. అందుకు సహకరించాల్సిందే ఉద్యోగులు అని అన్నారు. ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వహిస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదన్నారు. సరిహద్దుల్లో సైనికులు సక్రమంగా బాధ్యతలు నిర్వహించడం పట్లే మనం సుఖంగా జీవిస్తున్నాం అన్నారు ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు పట్టణానికి వచ్చే ప్రతి పంట పల్లెల నుంచి వస్తున్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకుడిపై విచారణ



కలికిరి, మేజర్‌న్యూస్ :కలికిరి మండలంలోని మేడికుర్తి గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకుడు అక్రమ్ పై విచారణ జరిపినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. మంగళవారం అన్నమయ్య జిల్లా డ్వామా కార్యాలయం నుంచి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాల మునయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు ఇచ్చినటువంటి ఫిర్యాదు పై విచారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఇచ్చినటువంటి సమాచారాన్ని పొందుపరచుకొని తదుపరి చర్యలు కోసం సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ విచారణలో క్షేత్ర సహాయకులపై ఉపాధి కూలీలు కొంతమందికి జాబ్ కార్డులు మంజూరు చేయడం లేదని, చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని, పనులు కల్పించడం లేదని అందుబాటులో లేడని తదితర సమస్యలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ సుజాత, పిఓ మనోహర్ పీవో రవి యాదవ్, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.







సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా
నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# బాలరాజు వాహనంపై దాడిని ఖండించిన యల్లటూరు

రాజంపేట మేజర్ న్యూస్ పోలవరంలో ఎమ్మెల్యే బాలరాజు వాహనంపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాళ్ల దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. దాడి సమయంలో ఎమ్మెల్యే వాహనంలో లేకపోవడం వలన ఎలాంటి హాని జరగకపోవడం శుభపరిణామం కానీ కారకులను శిక్షించాలని కోరారు.

# 55వ సారి రక్తదానం చేసిన డా.సయ్యద్ అహ్మద్



సుండుపల్లె మేజర్ న్యూస్ ప్రముఖ బాలీవుడ్ నటుడు సోను సూద్ జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణం దీపా బ్లడ్ బ్యాంక్ నందు 55వ రక్తదానం చేయడం జరిగిందని సంఘసేవకుడు డా. సయ్యద్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా డా.సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ఇది తన 55వ రక్తదానమని, రక్తదానం గురించి అపోహాలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అప్పుడే ఈ రక్త కొరత లేని సమాజం నిర్మించవచ్చని తను పేర్కొన్నారు. కార్యక్రమంలో టాలీవుడ్ కొరియోగ్రాఫర్ షేక్ రేష్మా, సంఘ సేవకుడు భూపతి యాదవ్, దీప బ్లడ్ బ్యాంక్ చైర్మన్ శివశంకర్ రెడ్డి, టెక్నీషియన్స్ నవిత , నరేష్, వెంకటేష్, రెడ్డప్ప పాల్గొన్నారు

# సిమ్మింగ్ పూల్‌ను తలపిస్తున్న సిమెంట్ రోడ్డు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలి గ్రామపంచాయతీ పరిధిలో సింగనమాల వీధి దర్గా ముందు బాగాన వర్షా కాలం ప్రారంభమైంది అంటే కచ్చితంగా ప్రారంభం నుండి కాలం పూర్తయ్యే వరకు ఇక్కడ నీరు నిల్వ ఉండడం సర్వ సాధారణము ఈ విషయముపై అనేకసార్లు పంచాయతీ అధికారులకు రాజకీయ నాయకులకు స్థానిక వ్యక్తులు ఫిర్యాదు చేయడం జరిగింది అయినప్పటికీ ఆ సమస్య పైన ఎవరు దృష్టి సారించకపోవడం వల్ల సమస్య సమస్యగానే మిగిలిపోయింది అక్కడ నివసి స్తున్న ప్రజల పాలిట శాపంగా పరిమళించింది రైల్వేకోడూర్ స్థానిక శాసన సభ్యులు నేడు ప్రత్యక్షంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇలా నీరు నిల్వ ఉంటే ఇబ్బంది కరంగా ఉంటుందని, సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతు న్నారు. మండల స్థాయి అధికారులు ఎక్కడా నీరు నిల్వ ఉండకూడదని అలా నీరు నిల్వ ఉండడం వల్ల బ్యాక్టీరియా లో అభివృద్ధి చెంది కచ్చితంగా ఆ ప్రాంత వాసులుకి ఆరోగ్యానికి ఇబ్బందికరంగా తయారవుతుందని గంటపరంగా చెబుతుంటారు ఇది కేవలం ఇక్కడ మాటలకు మాత్రమే పరిమితమైనది ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి నాయకులు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమం లో ముక్క రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ముక్కాసాయి వికాస్ రెడ్డి రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఆకేపాటి వెంకటరెడ్డి మాదాసు నరసింహ బత్తిన వేణుగోపాల్ రెడ్డి మధు సుబ్బరాయుడు శివరాం పాల్గొన్నారు

# ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



రామాపురం మేజర్ న్యూస్: ఈవోపీఆర్డి ఉషారాణి ఆదేశాల మేరకు మండలంలోని సరస్వతి పల్లె. కుమ్మరపల్లి పంచాయతీలో సర్పంచులు.మునీర్ భాష. ముక్కోటి భారతి .పంచాయతీ సెక్రెటరీ సూరం సంజీవరెడ్డి. బి. సాయి దీపక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు మంగళవారం నిర్వహించారు. సరస్వతిపల్లి. కొమ్మర పల్లి పంచాయతీలోని ప్రతి పల్లెలో గ్రామంలో వీధుల్లో ఉన్న చెత్తాచెదారం. ఊరు అనుకోని ఉన్న దిబ్బలు. కంపచెట్లు తొలగించి. గుంతలు ఉండే చోట బ్లీచింగ్. సున్నం చల్లించారు. కంప పొదలను జెసిబి సహాయముతో తొలగించారు. కుమ్మర పల్లిలో రక్షిత మంచినీటి మినీ ట్యాంకును కూలీల ద్వారా శుభ్రపరిచారు.

# మహిళా సమస్యలపై ముందుంటా



పీలేరు మేజర్ న్యూస్ మహిళల సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి నీరజారెడ్డి అన్నారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా స్థానిక టీడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన పీలేరు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పీలేరు మండలంలోని తమకు ఎక్కువ మెజారిటీ వచ్చిందని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. తెలుగు మహిళలకు ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని వెంటనే తాను స్పందించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సారి నీరజారెడ్డి పీలేరుకు వచ్చిన సందర్భంగా ఆమెను కలవడానికి మహిళలు పోటెత్తారు. పూల బొకే, శాలువాతో నీరజారెడ్డిని ఘనంగా సత్కరించారు. పై కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లెల రెడ్డి భాష, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, తెలుగు మహిళలు చందన, రెడ్డి రాణి, కళావతి, స్వర్ణ, ప్యారి జాన్, రమాదేవి, లక్ష్మీకాంత, అనురాధ, కుమారి, వాణి, షమ, సాధన, సత్యప్రియ, టిడిపి నాయకులు నల్లారి రియాజ్, ఖాదర్ హుస్సేన్, సురేష్, అంజి, బాలాజీ, మల్లికార్జున, పరి, గాండ్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం నగర పంచాయతీలో ఎంపీ డీవో కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలానికి సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో గ్రామ పంచాయతీలలో తీసుకోవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాల గురించి, త్రాగునీరు కలుషితం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియ జేయడం జరిగినది. పిఆర్‌వన్ మొబైల్ యాప్., ఓడిఎఫ్ మొబైల్ యాప్, హౌస్ టాక్స్ ప్యూరిఫికేషన్ మొదలైన వాటి గురించి క్షుణ్ణంగా తెలియ జేసి, ప్రగతి నివేదికలను తెలియజేయడం జరిగినది. ఈ ప్రగతి నివేదికలలో వెనుకబడిన గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులను ఇంజనీరింగ్ అసిస్టెంట్లను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశించడం జరిగినది. కార్యక్రమంలో డిఎల్‌పిఓ. రమణారెడ్డి, ఈవోపిఆర్ డి.శారదమ్మ ఎంపీడీవో జ్యోతి, డిఆర్‌పి రాఘవ రెడ్డి పాల్గొన్నారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



నందలూరు మేజర్ న్యూస్ రైల్వే కేంద్రంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కన్సల్టేటివ్ కమిటీ మెంబర్స్ కోరారు. మంగళవారం రైల్వే స్టేషన్లో రైల్వే స్టేషన్ మేనేజర్ కమలాకర్, రైల్వే కమెర్షియల్ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ ఆధ్వర్యంలో స్టేషన్ కంసల్టేటివ్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో నందలూరు రైల్వేకి సంబందించిన సమస్యలు, కల్పించాల్సిన సదుపాయాల గురించి చర్చ జరిగింది. నందలూరులో రైళ్ల నిలుపుదల, రైళ్లకు నీళ్ళు నింపడం,రైల్వే ఫంక్షన్ హాళ్ళో సదుపాయాల ఆధునీకరణ నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ పాస్ ని త్వరితగతిన పూర్తి చేయడం ప్రయాణికులకు వెయిటింగ్ రూమ్ లాంటివి తప్పనిసరిగా కావాలని కమిటీ మెంబర్స్ డిమాండ్ చేశారు. ప్రయాణికుల సంఖ్య పెరగడానికి రైల్వే ప్రయాణ ప్రాముఖ్యతను స్థానిక ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ప్రయాణికుల సంఖ్యను పెంపొందిస్తామని కమిటీ మెంబెర్స్ హామీ ఇచ్చారు. సమావేశంలో కమిటీ మెంబర్స్ డా. అరిగెరాంప్రసాద్, సమ్మెట శివప్రసాద్, ముంగి సుబ్బారాయుడు, మురళి, రైల్వే ఆర్ పి ఎఫ్ ఏఎస్ఐ రవి బాబు హాజరయ్యారు.

# ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే నల్లారికి వినతి



కలికిరి మేజర్ న్యూస్ : ఉపాధి కల్పించండి సార్ అని కేవి పల్లి మండలం, తిమ్మాపురంకు చెందిన వితంతు మహిళ ఆయేషా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని వేడుకుంది. తన భర్త జాఫర్ (35) మూడు నెలల క్రితం ఓ ప్రమాదంలో మరణించగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు 9వ తరగతి చదువుతున్న కుమారుడు, ఏడవ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారని వారిని పోషించుటకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె తన పిల్లలతో కలిసి మంగళవారం నగిరి పల్లిలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని వేడుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పక ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

## జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి



కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి మండల అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి ఆదేశించారు. మంగళవారం ఆమె గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించారు. సాధారణ పర్యవేక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ లోని పారిశుధ్య కార్యక్రమాలు గ్రామ పంచాయతీ కార్యాలయం తనిఖీ చేశారు. పి ఆర్ వన్ యాప్ ఓడిఎఫ్ యాప్ లను స్వయంగా తనికి చేసి వాటిపై సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. విజువల్లీ క్లీన్డ్ గ్రామ పంచాయతీలో భాగంగా మునేళ్ళపల్లి గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. మర్రికుంటపల్లి మునోళ్ళపల్లి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో కలికిరి మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ వై. గురు మోహన్, మర్రికుంటపల్లి, మునోళ్ళపల్లి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వరి మినుము పంటలను పరిశీలన



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం వల్లూరు మండలాల్లోని గ్రామాలలో వరి మినుము పంటలను పరిశీలించిన కమలాపురం వ్యవసాయ సహాయక సంచాలకులు ఏవి నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంటలో పసుపు,నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయడం జరిగినది. పసుపు రంగు జిగురు అట్టలకు తెల్ల దోమ మరియు నీలం రంగు జిగురట్టలకు తామర పురుగులు ఆకర్షించబడతాయి. వీటి ద్వారా తెల్లదోమ మరియు తామర పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలను చేపట్టవచ్చును. తెల్ల దోమ ఉద్ధృతి ఎక్కువగా ఉన్నాయి ఎడల ఆసిటామిప్రిడ్ పురుగుమందును 0.3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తామర పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉన్న యెడల ఫిప్రోనిల్ పురుగుమందును 1 మిల్లి లీటరు లీటరు నీటికి మరియు తెల్లదోమ మరియు తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్‌ఇమిడా క్లోప్రిడ్ కాంబినేషన్ పురుగుమందు 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. కమలాపురం మండలంలోని పుట్టంపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వరి పంట పొలాలను సందర్శించి వరిలో కాలిబాటలు ప్రతి 2 మీటర్లకు గాను 20 సెంటి మీటర్లు కాలి బాటలు తీయడం వలన కలిగే ఉపయోగాలను తెలియ జేశారు. కాలిబాటల ద్వారా పంట పొలంలో గాలి సూర్యరశ్మి బాగా ప్రసరించి ప్రధానంగా సుడిదోమ పురుగును నివారించవచ్చును ఎరువులు మరియు పురుగుమందుల పిచికారికి కూడా కాలిబాటలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని సహాయ వ్యవసాయ సంచాలకులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి వ్యవసాయ శాఖ సిబ్బంది ఇందిర,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లేత చింతలో పోషకాలు అధికం

### చింత చిగురులో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాల్లో



మైలవరం, మేజర్‌న్యూస్ : చింత చెట్టు చిగురు చూడు... చిన్నదాని పొగరు చూడు.. చింత చిగురు పుల్లగున్నదోయి.. నా స్వామి రంగా చిన్నదేమో తీయగున్నదోయ్ అని ఓ సినీ కవి పదచు పిల్లను చింత చిగురుతో పోల్చాడు. చింత చచ్చిన పులుపు చావదు.అన్న సామెత పల్లెలో తరచు వింటుంటాము. పులుపు సంగతి ఎలా ఉన్నా...చింత చిగురు తినడం వలన ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వేసవికాలంలో చింత చెట్లకు చిగురు వస్తుంది దీనికి మార్కెట్లో ఒక రేంజ్ లో డిమాండ్ ఉంటుంది. దీని నుంచి కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి చాలా అవసరం. ఇందులో విటమిన్ "ఏ "కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఇమ్యూనిటీని పవర్‌ను బూస్ట్ చేస్తుంది. విటమిన్ "సి"శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ తప్పిస్తుంది. విటమిన్ " కె" ఎముకల ఆరోగ్యానికి, రక్తం గడ్డ కట్టడానికి చాలా అవసరం. ఇంత చిగురులో శుద్ధి చేసే గుణాలు కాలేయం పనితీరును ఇంప్రూవ్ చేస్తాయి. వీటిలోని సమ్మేళనాదు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.దీంతో గుండె జబ్బుల సమస్య తగ్గుతుంది. చింత చిగురులో నేచురల్ పెయిన్ కిల్లింగ్ ప్రాపర్టీస్ ఉంటాయి. ఇవి పీరియడ్ పెయిన్స్ నేచురల్ తగ్గించగలవు.చింతచిగురు మధుమేహం లక్షణాలు తగ్గించే గుణాలు ఉన్నాయి. రక్తంలో చక్కెర స్థాయిలో పెరగకుండా ఆపుతాయి. కామెర్లను నయం చేయడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి. చింత చిగురు ఆకులతో తయారుచేసిన రసం తాగిన ఆరోగ్యానికి మంచిది. చింతచిగురులు పోషకాలు అధికంగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.

## పలు అంగన్వాడీ సెంటర్ల ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ



చిట్వేలి, మేజర్‌న్యూస్: చిట్వేల్ మండలం లోని పలు అంగన్వాడీ కేంద్రాలను చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆమె వెంట ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ వసుంధరమ్మ కూడా ఈ తనిఖీలలో పాల్గొన్నారు. మండలంలోని నాగవరం పరిధిలోని తుమ్మ కొండ, తుమ్మ కొండ ఎస్టి కాలనీ, సిద్ధారెడ్డి పల్లి ఎస్టీ కాలనీ, కె వి ఆర్ ఆర్ పురం, దేవరాయపల్లి, నాగవరం తదితర అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ హాజరు, సెంటర్ల నిర్వహణ, ప్రీస్కూల్ కార్యక్రమాలు, మెనూ ప్రకారం భోజనం, వర్కరు హెల్పర్ శుభ్రత, అంగన్వాడీ పని వేళలు పాటించడం, రిజిస్టర్ల నిర్వహణ, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. జరిగిందని తెలియజేశారు మండలంలో చాలా ప్రాంతాలలో అనేక అంగన్వాడీ స్కూల్స్ టైమింగ్ ప్రకారం పని చేయడం లేదని కచ్చితంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రతి సెంటరు కచ్చితంగా పనిచేసే విధంగా ఉండాలని ఎక్కడైనా ముందుగా మూసి వేసినట్లు సమాచారం వస్తే వారి పరి వారి పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కళాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంది

### ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కళాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు మంగళవారం స్థానిక షాదీఖానాలో త్యాగరాజస్వామి పదవ ఆరాధన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు అందరికీ బంధువులని కళాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరు ఏదో ఒక కలలో నైపుణ్య సంపాదించాలని ఆయన తెలిపారు ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా మంచిదన్నారు మీరు చేసే ఇలాంటి మంచి కార్యక్రమాలే రాబోవు తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు ఈ పరిగెత్తే కాలంలో ఈ కలను కాపాడుకుంటూ ఉండాలని ఏ వృత్తిలో పని చేసుకుంటూ ఉన్న కూడా దీన్ని మాత్రం కాపాడుకుంటూ వస్తున్నారు ఏ శుభకార్యం ఉండాలన్న మీరు ముందుండి వాక్యం మొదలుపెట్టి ప్రారంభిస్తారు అన్నారు ప్రతి శుభకార్యానికి ముందు బంధువులు వచ్చినా రాకపోయినా కూడా మీరు ఉంటేనే శుభకార్యం ప్రారంభమవుతుందన్నారు కళాకారులకు ప్రోత్సహించేందుకు ఎప్పటికీ ముందు ఉంటానని మీకు ఏ అవసరం వచ్చినా నా వద్దకు వస్తే సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా వాసుదేవ రెడ్డి కంకర్ సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి పల్లె రామసుబ్బారెడ్డి బోయిల శంకర్ రెడ్డి రాఘవరెడ్డి గంగాధర్ రెడ్డి. రెడ్డి కరీం మాజీ కోఆప్షన్ నెంబర్ అన్వర్ భాష శ్రీనివాసులు అబ్దుల్ నబి నాగరాజు అంజి శేఖర్ రెడ్డి నాగేంద్ర లక్ష్మయ్య అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



రామాపురం మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి తుమ్మల ఓబులేసు అన్నారు. మండల కేంద్ర మైన రామాపురంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ హయాంలో పేద ప్రజలకు పక్క గృహాల కోసం పట్టణంలో ఒక సెంటు గ్రామాలలో ఒకటిన్నర సెంటు ఇచ్చారని ప్రస్తుతము జగన్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆ పక్క గృహాలు వివిధ దశలలోనే నిలిచిపోయాయి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు తోపాటు ఒక్కొక్క గృహానికి 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం కాక ఉపాధి హామీ పథకంలో 30 వేల రూపాయలు లబ్ధిదారునికి గృహ నిర్మాణానికి ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అమరావతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15.000 కోట్లు మంజూరు చేసిందని వారన్నారు. అధికారం వచ్చి 50 రోజు కె కూటమి ప్రభుత్వం రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన్నారు. ఐదేళ్లలో పోలవరం తోపాటు. మిగిలిన చిన్న చిన్న ప్రాజెక్టులు కూడా పూర్తి అవుతాయన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం రూ 2100 కోట్లు నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తేవడంతో సీఎం చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు. రాష్ట్ర రవాణా మరియు క్రీడ శాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డి లకు అన్నమయ్య జిల్లా తరపున ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గం లోని నీటి సమస్య ఉన్నగ్రామాలలో దాహం తీర్చడానికి వెంటనే ఆయన స్పందిస్తూ గ్రామాలలో త్రాగునీటి బోర్లు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు నాగభూషణ్ రెడ్డి. మండల యువ నాయకుడు దేవదర్శన్ రెడ్డి. బసిరెడ్డి. మల్లికార్జున. తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించే ప్రవేట్ స్కూల్ యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలి

### డిఇఓకు వినతి పత్రం ఇచ్చిన ఆర్‌విపిఎస్ సభ్యులు



కడప,మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిఇఓ అనురాధకి వినతి పత్రం అందించిన ఆర్ వి పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసి పాములేటి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక పాఠశాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా షాపింగ్ కాంప్లెక్స్ లో, దుకాణాల మధ్య నడుపుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు అని అన్నారు, అలాగే ఫైర్ సేఫ్టీ లేకుండా క్వాలిఫైడ్ టీచర్స్ ను పెట్టుకోకుండా పది, ఇంటర్ ఫెయిల్ అయిన వారితో విద్య బోధన చేపిస్తున్నారు, స్కూల్స్ లోనే బుక్స్, యూనిఫామ్, బ్యాగ్స్ వంటివి అమ్ముతూ వ్యాపారం చేసుకుంటున్నారు అని తెలిపారు, అందుకనే డీఈఓ కు వినతి పత్రం అందించి జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో తనిఖీలు చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో కోరమన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, సుమంత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు



పుల్లంపేట,మేజర్‌న్యూస్: మంగళవారం రైల్వేకోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రెడ్డిపల్లి చెరువు కట్టపై వెలసి ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గుడి దగ్గర శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయాన్ని దర్శించడం ఎంతో సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేసేందుకు సిద్ధంగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

కడప మేజర్‌న్యూస్ : చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి అని, పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు మేలు చేయటమే గాక వారికి ఆదర్శంగా నిలవాలని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్ర చౌధురి పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, కడప ఆధ్వర్యంలో ఎస్ కెఆర్&ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ రాజేంద్ర చౌధురి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు, ఎస్ కెఆర్, ఎస్ కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. సలీమ్ బాష మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం – ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు, దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచటంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ఆవశ్యకమన్న ప్రధానమంత్రి మాటలు అక్షర సత్యాలని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని మొక్కలు అమ్మ హ్యాష్ ట్యాగ్ లను వినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..